# సంపాదకీయం

## బంగారం ధరలకు కళ్లెమెప్పుడు

దేశీయంగా బంగారు ఆభరణాలకు డిమాండ్ లేకపోయినప్పటికీ బంగారం ధర ఎందుకు పెరుగుతుందా అనే సందేహం కలగవచ్చు. నిజానికి బంగారం ధర పెరగడానికి ప్రధానంగా అంతర్జాతీయ మార్కెట్లే కారణమని చెప్పవచ్చు. అమెరికా అధ్యక్షుడు దోనాల్డ్ ట్రంప్ పదవీ బాధ్యతలు చేపట్టిన తర్వాత ప్రపంచ దేశాల పైన సుంకాల పేరుతో అన్ని దేశాల పైన పన్ను బాదుడు మొదలుపెట్టారు.బంగారం ధర ప్రతిరోజు భారీగా పెరుగుతోంది. అడ్డు అదుపు లేకుండా పసిడి ధరలు పెరగడానికి ప్రధానంగా అంతర్జాతీయ మార్కెట్లో పరిస్థితులే కారణమని నిపుణులు పేర్కొంటున్నారు. ఓవైపు భారీగా పెరిగిన ధరల నేపథ్యంలో పసిడి ఆభరణాలు కొనుగోలు చేసేందుకు జనాలు షాపులకు రావడం లేదు. మరోవైపు తయారీదారులకు కూడా భారీగా పెరిగిన పసిడి ధరలతో ఆభరణాలు తయారు చేయాలంటే కూడా 24 క్యారెట్ల గోల్డ్ బిస్కెట్లను కొనుగోలు చేయడానికి పెద్ద ఎత్తున ఖర్చు చేయాల్సిన పరిస్థితి ఏర్పడింది. మరోవైపు మార్కెట్లో ఆశించినంత సేల్స్ లేకపోవడంతో పసిడి వ్యాపారులు సైతం పెద్ద ఎత్తున నష్టపోతున్నారని చెప్పవచ్చు. పెరుగుతున్న ధరల వల్ల అటు కస్టమర్లు, అలాగే మరోవైపు బంగారు ఆభరణాల తయారీదారులు సైతం నష్టపోతున్నారు. డిమాండ్ తగ్గిపోవడంతో పాటు, ముడి బంగారం ధర భారీగా పెరిగిపోవడం వల్ల అటు తయారీ దారులకు కూడా పెద్ద ఎత్తున నష్టం వాటిల్లే పరిస్థితి ఏర్పడింది.ఇదిలా ఉంటే అటు దేశీయంగా బంగారు ఆభరణాలకు డిమాండ్ లేకపోయినప్పటికీ బంగారం ధర ఎందుకు పెరుగుతుందా అనే సందేహం కలగవచ్చు. నిజానికి బంగారం ధర పెరగడానికి ప్రధానంగా అంతర్జాతీయ మార్కెట్లే కారణమని చెప్పవచ్చు. అమెరికా అధ్యక్షుడు దోనాల్డ్ ట్రంప్ పదవీ బాధ్యతలు చేపట్టిన తర్వాత ప్రపంచ దేశాల పైన సుంకాల పేరుతో అన్ని దేశాల పైన పన్ను బాదుడు మొదలుపెట్టారు. దీంతో ప్రపంచవ్యాప్తంగా వాణిజ్యం పెద్ద ఎత్తున దెబ్బతిన్నది అని చెప్పవచ్చు. ఫలితంగా ఇన్వెస్టర్లు స్టాక్ మార్కెట్లో తమ పెట్టుబడులను బంగారం వైపు తరలించడం ప్రారంభించారు. సాధారణంగా బంగారాన్ని సురక్షితమైన పెట్టుబడి సాధనంగా చెబుతుంటారు.అంతర్జాతీయ మార్కెట్లలో ఎప్పుడూ ఒడిదుడుకులు ఏర్పడినప్పటికీ ఇన్వెస్టర్లు తమ పెట్టుబడులను బంగారం వైపు తరలిస్తుంటారు. దీంతో పసిడి ఆభరణాల డిమాండ్ తో సంబంధం లేకుండా అంతర్జాతీయ మార్కెట్లలో బంగారం ధర పెరగడం ప్రారంభించింది. చైనా సెంట్రల్ బ్యాంకు సైతం పెద్ద ఎత్తున ముడి బంగారం కొనుగోలు చేసిన నేపథ్యంలో బంగారం డిమాండ్ భారీగా పెరిగిపోయి ధరలు కూడా ఒక్కసారిగా ఆకాశాన్ని తాకడం ప్రారంభించాయి. చరిత్రలో ఎప్పుడు లేని విధంగా బంగారం ధర ఒక ఔన్స్ 3000 డాలర్ల నుంచి 4000 డాలర్లకు ఈ ఏడా?ది పెరగింది. ఫలితంగా బంగారం ధర దేశీయ మార్కెట్లలో ఏకంగా 24 క్యారెట్ల 10 గ్రాములకు గానూ 1.30 లక్షల రూపాయలకు తాకింది. డాలర్ విలువ పుంజుకోవడం ద్వారా బంగారం విలువ కూడా తగ్గే అవకాశం ఉంటుంది. అమెరికా డాలర్ విలువ పెరగడానికి ట్రంప్ సర్కార్ చర్యలు తీసుకున్నట్లయితే బంగారం ధర కూడా తగ్గే అవకాశం ఉంటుంది. అమెరికా ఫెడరల్ రిజర్వ్ వడ్డీరేట్లు పెంచినట్లయితే, అమెరికా జారీ చేసే ట్రెజరీ బాండ్ల యీల్డ్స్ రాబడి పెరుగుతుంది అప్పుడు ఇన్వెస్టర్లు తమ పెట్టుబడులను బంగారం వైపు నుంచి తరలించి అమెరికా జారీ చేసే ట్రెజరీ బాండ్ల వైపు పెడతారు. ఫలితంగా బంగారం ధర తగ్గే అవకాశం ఉంటుంది.రాజకీయ అస్థిరత, వాణిజ్య వివాదాలు, భౌగోళిక ఉద్రిక్తతల కారణంగా పెట్టుబడిదారులు బంగారం వైపు మొగ్గు చూపుతారు. ఈ స్థాయిలో పెరుగుతున్న గోల్డ్ త్వరలోనే పతనం కానుందని అంటున్నారు,ఈ సంవత్సరం బంగారం ధరలు భారీగా పెరిగాయి. వార్షిక ప్రాతిపదికన బంగారం ధర దాదాపు 61 శాతం పెరిగింది, ఇది షేర్లు, బాండ్లు, ఇతర పెట్టుబడి సాధనాలతో పోలిస్తే పెట్టుబడిదారులకు అత్యధిక రాబడిని అందించే ఎంపికగా నిరూపితమైంది. అయితే, రాబోయే రోజుల్లో ఈ పెరుగుదల కొనసాగుతుందా లేదా బంగారం ధరలు తగ్గుతాయా అనే ప్రశ్న ఇప్పుడు మార్కెట్లో తలెత్తుతోంది. బ్యాంక్ ప్రకారం, వచ్చే ఏడాది బంగారం ధరలు భారీగా పడిపోయే అవకాశం ఉంది. ఈ సంవత్సరం బంగారం రికార్డు స్థాయికి చేరుకోవడానికి ప్రధాన కారణాలు భౌగోళిక-రాజకీయ ఉద్రిక్తత, ఆర్థిక అనిశ్చితి, డాలర్ బలహీనత, జూ వడ్డీ రేట్లలో మార్పులుగా భావిస్తున్నారు. స్పాట్ గోల్డ్ ఇప్పటివరకు అత్యధికంగా ఔన్సుకు వి4,225.69కి చేరుకుంది, ఆ తర్వాత 0.4 శాతం పెరిగి వి4,224.79కి చేరుకుంది.ప్రపంచ మార్కెట్లలో అనిశ్చితి లేదా సంక్షోభం ఏర్పడినప్పుడల్లా, పెట్టుబడిదారులు సురక్షితమైన ఆస్తిగా బంగారంలో పెట్టుబడులు పెంచుతారు. రాయిటర్స్ ద్వారా ఉటంకించిన నివేదిక ప్రకారం, ఈ సంవత్సరం చివరి నాటికి బంగారం ధరలు ఔన్సుకు వి4,400 వరకు చేరుకోవచ్చు, అయితే 2026 జూన్ నాటికి ఇది వి4,600 చుట్టూ ఉండవచ్చు. అయితే, వచ్చే ఏడాది ద్వితీయార్థంలో ధరలు భారీగా తగ్గే అవకాశం ఉంది. రాజకీయ అస్థిరత, సుంకాల వివాదాలు, భౌగోళిక-రాజకీయ ఉద్రిక్తత వంటి కారణాల వల్ల పెట్టుబడిదారులు ఇప్పటికీ బంగారం వైపు ఆకర్షితులవుతారు. 2026 మధ్య నాటికి వెండి ధరలు ఔన్సుకు వి57.50కి చేరుకోవచ్చని కూడా నివేదిక అంచనా వేసింది. అయితే, జూ ఫెడరల్ రిజర్వ్ కఠినంగా వ్యవహరిస్తే లేదా జూ ఆర్థిక వ్యవస్థ ఊహించిన దానికంటే మెరుగ్గా రాణిస్తే, దీనికి వ్యతిరేక ప్రభావం ఉండవచ్చు. బంగారం ధరలు తగ్గుతాయి.

## పుట్టినరోజు శుభాకాంక్షలు..




నందిగామ సీఐ వై వి వి ఎల్ నాయడు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపిన woyw 261/2024జర్నలిస్ట్ వెల్ఫర్ అసోసియేషన్ సీఐ కు పూలబొకే ఇచ్చి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు వారిలో ఎం డి షాబాన్ పాషా (లక్ష్యం దిన పత్రిక )గాడిపర్తి సీతారాం వనిత( టీవీ )పండు( టైమ్స్ దిన పత్రిక )బి రాజు (నమస్తే ఇందూర్ )బచ్చులకూరి చందు ( శ్రేష్ఠ భారతి దిన పత్రిక ) కుంచె లక్షణ్ (ఐ ఎస్ ఆర్ టీవీ )తేజ (తేజటీవీ )పాల్గొన్నారు

## నందిగామలో శ్రీ లక్ష్మీ నారాయణ కళ్యాణ మహోత్సవకార్యక్రమం లో- విప్ తంగిరాల సౌమ్య









**నందిగామ (లక్ష్యం న్యూస్)**

నందిగామ పట్టణంలోని సీఎం రోడ్‌లో ఉన్న భగవాన్ శ్రీ సత్యసాయి సేవా సమితి భవనంలో శ్రీ లక్ష్మీ నారాయణ అష్టోత్తర శత కళ్యాణ మహోత్సవం వైభవంగా నిర్వహించబడింది. ఈ పుణ్యకార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ విప్,ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య ప్రత్యేక అతిథిగా పాల్గొన్నారు.వేద పండితుల మంత్రోచ్చరణతో మహోత్సవం ప్రారంభమై,సంప్రదాయ పద్ధతిలో విశేష పూజలు నిర్వహించబడ్డాయి. ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య భక్తిశ్రద్ధలతో పూజా కార్యక్రమాల్లో పాల్గొని, వేద పండితుల ఆశీర్వచనాన్ని స్వీకరించారు. అనంతరం ఆమె భక్తులకు శుభాకాంక్షలు తెలియజేస్తూ, ఇలాంటి ఆధ్యాత్మిక కార్యక్రమాలు సమాజంలో సానుకూల మార్పులకు దోహదపడతాయని అభిప్రాయపడ్డారు.కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ మండవ కృష్ణకుమారి, భక్తులు, స్థానిక ప్రజలు, సత్యసాయి సేవా సమితి సభ్యులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని మహోత్సవాన్ని విజయవంతంగా నిర్వహించారు.

## విద్యార్థులకు ఉచితంగా కంటి వైద్య పరీక్షలు

నందిగామ లైన్స్ క్లబ్ ఆధ్వర్యంలో శుక్రవారం విద్యార్థులకు ఉచితంగా కంటి వైద్య పరీక్షలు నిర్వహిం చారు. నందిగామ పట్టణం లోని శ్రీవిద్య స్కూల్లో లయన్స్ క్లబ్ అధ్యక్షుడు మాలెంపాటి ప్రసాదరావు ఆధ్వర్యంలో సుమారు 300 మందికి వైద్య పరీక్షలు నిర్వహించి అవసరమైన వారికి ఉచితంగా కళ్ళజోళ్ళు అందజేశారు ఈ కార్యక్రమంలో చెరుకుమల్లి శ్రీనివాసరావు సీతారామయ్య శ్రీనివాసరావు సాంబశివరావు తదితర లైన్స్ క్లబ్ సభ్యులు శ్రీవిద్య స్కూల్ ప్రిన్సిపాల్, కరస్పాండెంట్ చైర్మన్ లు మేకల రాము కందుల మల్లికార్జునరావు తదితరులు పాల్గొన్నారు





## మీడియా స్వేచ్ఛపై ముప్పేట దాడి తగదు..





**గుంటూరు అక్టోబర్ 17 లక్ష్యం ప్రతినిధి**

పత్రిక, మీడియా స్వేచ్ఛపై కూటమి ప్రభుత్వం దాడి చేయడం ఆపాలని ప్రజా సంఘాలు, మహిళా సంఘాలు, జర్నలిస్టు సంఘాలు డిమాండ్ చేశాయి. శుక్రవారం కలెక్టరేట్ వద్ద ఆందోళన నిర్వహించాయి. అనంతరం ఎస్పీ కార్యాలయంలో ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా జర్నలిస్టు సంఘ నాయకులు, న్యాయవాద సంఘ నాయకులు,మహిళా సంఘాల నాయకులు, ప్రజాసంఘాలు నాయకులు మాట్లాడారు.గత మూడు రోజుల్లో సాక్షి పత్రిక కార్యాలయాల్లో పోలీసులు దాడులు నిర్వహించి జర్నలిస్టులను వేధించడం దుర్మార్గం అన్నారు. ఇటువంటి ఇటువంటి అప్రజా స్వామీక చర్యలను మానుకోవాలని ముక్తకంఠంతో కోరారు. న్యాయవాద సంఘాల నేత వెంకటరెడ్డి మాట్లాడారు. రాష్ట్రంలో మీడియా స్వేచ్ఛకు స్వాతంత్రానికి ప్రభుత్వం తిలోదకాలు ఇస్తుందన్నారు. ఇప్పటికైనా మీడియా స్వేచ్ఛను కాపాడాలని ఆయన కోరారు.అలాగే మహిళా సంఘం నేత జయసుధ మాట్లాడారు.సాక్షి ఇతర కార్యాలయాల్లో పోలీసులు ప్రవేశించి తప్పుడు కేసులు నమోదు చేయడం దుర్మార్గమన్నారు. కల్తీ మద్యం కేసు విషయంలో వార్తలు వస్తే వాటిని చట్టపరంగా ఎదుర్కోవాలి అన్నారు. అలా కాకుండా కూటమి ప్రభుత్వం తన ఇష్టానుసారం పోలీసులు చేత వేధింపులకు దిగుతుందని ఆమె ఆరోపించారు. ప్రజా యువజన సంఘం నేత వలి మాట్లాడారు.రాష్ట్రంలో, దేశంలో కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు పత్రికా స్వేచ్ఛను కాల రాస్తున్నాయని ధ్వజమెత్తరు. రాష్ట్రంలో ఏ పత్రికైనా,ఏ మీడియా సంస్థ అయినా స్వేచ్ఛగా వార్తలు రాస్తే ప్రభుత్వాలు సహించడం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇటువంటి పద్ధతిని మార్చుకోవాలని ఆయన హితోపలికారు.

## కార్యకర్తల సంక్షేమానికి ప్రాధాన్యం : మాజీ ఎమ్మెల్యే శివకుమార్







**కొల్లిపర అక్టోబర్ 17 (లక్ష్యం న్యూస్)**

వల్లభాపురం : ఇకపై పార్టీ కార్యకర్తలకు తప్పకుండా మేలు జరుగుతుందని వైఎస్సార్ సీపీ తెనాలి నియోజకవర్గ సమన్వయకర్త మాజీ ఎమ్మెల్యే అన్నాబత్తున శివకుమార్ అన్నారు. పార్టీ గ్రామ, వార్డు కమిటీల నియామకంలో భాగంగా మండల పరిధిలోని వల్లభాపురం గ్రామంలో నిన్న రాత్రి ముఖ్య నేతల సమావేశాన్ని ఏర్పాటు చేసి కమిటీలను ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న శివకుమార్ మాట్లాడుతూ గతంలోలా కాకుండా పార్టీ తప్పకుండా ప్రతి కార్యకర్తను గుర్తించే పనిలో ఉందన్నారు. ప్రతి గ్రామంలో కమిటీల ఏర్పాటు పూర్తయిన తర్వాత ఐడి కార్డులు ఇస్తారని ప్రతి కార్యకర్త వివరాలు మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి డాష్ బోర్డులో ఉంటాయన్నారు. వైఎస్సార్సీపి గత 5 ఏళ్ల పాలనలో దేశంలో ఎక్కడా లేనివిధంగా ప్రతి ఇంటికి సంక్షేమం, అభివృద్ధి అందించటం జరిగిందన్నారు. తెనాలి నియోజకవర్గంలో వైఎస్సార్సీపి ఐదేళ్ల పాలనలో రాష్ట్రంలో రూ.2.85 లక్షల కోట్లు సంక్షేమానికి అందించామన్నారు. నియోజకవర్గంలో రూ.1800 కోట్లు సంక్షేమం ద్వారా నేరుగా ప్రజల ఖాతాల్లో జమ చేసిన ఏకైక ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి మాత్రమే అని అన్నారు. మండల, గ్రామ కమిటీలు, అనుబంధ కమిటీలను పటిష్టంగా నియమించి వారి ద్వారా గ్రామాల్లో సంక్షేమం అందించి పార్టీ బలోపేతం చేయటం జరుగుతుందన్నారు. మళ్లీ పార్టీ అధికారంలోకి వచ్చాక గ్రామాల్లో ఇప్పుడు ఏర్పాటు చేసిన ఆయా కమిటీలకే పరిపాలనలో నిర్ణయాధికారం ఉంటుందన్నారు. ఆయా గ్రామ పార్టీ సీనియర్ నాయకులు వారి గ్రామాల్లో సమర్ధులతో కూడిన కమిటీలను నియమించుకోవాలని సూచించారు. కమిటీలు పూర్తయిన తర్వాత కమిటీ సభ్యులు మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా సంతకాల సేకరణ కార్యక్రమం చేపట్టాలన్నారు. కమిటీ పరిశీలకులుగా ఆళ్ల శివ నాగిరెడ్డి, పార్టీ మండల అధ్యక్షుడు కళ్ళం వెంకటప్ప రెడ్డి, బాబూజీ రెడ్డి, అవుతూ పోతిరెడ్డి, అవుతూ నగేష్ రెడ్డి, వంగ సుధాకర్ రెడ్డి, ఉత్తేజ్ రెడ్డి, హర్షవర్ధన్ రెడ్డి పార్టీ కార్యకర్తలు, నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## అధ్వన్న హాస్టళ్లను ఆధునికరిద్దాం: విద్యార్థుల అవస్థలకు అంతం పలుకుదాం



**గుంటూరు, అక్టోబరు 17 లక్ష్యం ప్రతినిధి**

ప్రభుత్వ భవనాలలో నడుస్తున్న సంక్షేమ వసతి గృహాల ముఖ చిత్రాలు మారాలని జిల్లా కలెక్టర్ ఏ తమీమ్ అన్సారియా అన్నారు. వివిధ ఇంజనీరింగ్, సంక్షేమ శాఖలతో శుక్రవారం కలెక్టర్ కార్యాలయంలో జిల్లా కలెక్టర్ సమీక్షించారు. వసతి గృహాల భవనాలు సుందరంగా, ఆహ్లాదకరంగా మారాలని తద్వారా అందులో ఉంటున్న విద్యార్థుల మానసిక స్థితిలో మార్పు వస్తుందని అభిప్రాయం వ్యక్తం చేశారు. పరిసరాల ప్రభావం వారి ఆలోచనలు ఉన్నతంగా మార్చుటకు దోహదం చేస్తుందని అన్నారు. ప్రభుత్వ భవనాల్లో ఉన్న 20 సాంఘిక సంక్షేమ వసతి గృహాలు, 8 బిసి సంక్షేమ వసతి గృహాలు, 3 గిరిజన సంక్షేమ వసతి గృహాలుతో సహా అంగన్వాడీ కేంద్రాలలో అవసరమగు మౌలిక సదుపాయాలు గుర్తించాలని ఇ.డబ్ల్యూ.ఐ.డి.సి, గిరిజన సంక్షేమ శాఖ ఇంజినీరింగ్ అధికారులను ఆదేశించారు. ప్రతి అవసరాన్ని గుర్తించి జాబితా తయారు చేయాలని, తగిన అంచనాలు తయారు చేయాలని అన్నారు. ప్రతి వసతి గృహం రూపురేఖలు మారాలని స్పష్టం చేశారు. విద్యార్థులకు పరిశుభ్రమైన పరిసరాలు, రక్షిత తాగునీరు, ఆహ్లాదకర వాతావరణం అందాలని వివరించారు. విద్యార్థుల ఆరోగ్యానికి, వారిలో సృజనాత్మకత పెరుగుటకు ప్రతి అంశం దోహదం కావాలని పేర్కొన్నారు.

# పేదలకు విద్య, వైద్యం ను దూరం చేసే కుట్ర : తెనాలి మాజీ ఎమ్మెల్యే శివకుమార్

**కొల్లిపర అక్టోబర్ 17 (లక్ష్యం న్యూస్)**

- అందుకే వైద్య విద్య కళాశాలలో ప్రైవేటీకరణ
- మాజీ ఎమ్మెల్యే శివకుమార్
- వల్లభాపురం లో కోటి సంతకాల సేకరణ



వల్లభాపురం : రాష్ట్రంలో పేదలకు వైద్యం, విద్య ను దూరం చేయడానికి చంద్రబాబు కుట్ర పన్నారని, అందుకే వైద్య కళాశాలలో ప్రైవేటీకరణం చేస్తున్నారని వైఎస్ఆర్సిపి తెనాలి సమన్వయకర్త మాజీ ఎమ్మెల్యే అన్నాబత్తుని శివకుమార్ ధ్వజమెత్తారు. మండల పరిధిలోని వల్లభాపురం గ్రామంలో నిన్న రాత్రి గ్రామ కమిటీల ఏర్పాటు, అనంతరం కూటమి ప్రభుత్వం చేపట్టిన వైద్య కళాశాలల ప్రైవేటీకరణను నిరసిస్తూ కోటి సంతకాల సేకరణ కార్యక్రమం నియోజకవర్గంలో తొలిసారిగా వల్లభాపురం గ్రామంలో మాజీ ఎమ్మెల్యే అన్నాబత్తుని శివకుమార్ చేతుల మీదుగా ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో గ్రామంలోని ప్రజలు స్వచ్ఛందంగా పాల్గొని సంతకాలు చేశారు. ఈ సందర్భంగా శివకుమార్ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం వైద్య కళాశాలలను ప్రైవేటీకరణ చేసి, బడా బాబులకు అప్పగించాలని చూస్తుందన్నారు. దీనికి చెక్ పెట్టేందుకు వైఎస్సార్ సీపీ ఆధ్వర్యంలో మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి కోటి సంతకాల సేకరణ కార్యక్రమం ప్రతి గ్రామంలో పట్టణాల్లో తలపెట్టారన్నారు. ప్రభుత్వం నిర్మించిన మెడికల్ కళాశాలను ప్రైవేటు వ్యక్తులకు కట్టబెట్టడం వలన పేదలకు, పేద విద్యార్థులకు, పేద రోగులకు తీవ్రమైన అన్యాయం జరుగుతుందన్నారు. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం వచ్చిన 15 నెలలలో పేద ప్రజలకు వైద్యం భారంగా మారిందని, ఎన్టీఆర్ వైద్య సేవగా పేరు మార్చిన ఆరోగ్యశ్రీని నేటి కూటమి ప్రభుత్వం నీరుగార్చిందన్నారు. వివిధ ఆసుపత్రులకు సుమారు రూ.3 వేల కోట్లు బకాయిలు ఉండటంతో రాష్ట్రవ్యాప్తంగా నేడు ఆరోగ్య సేవలు నిలిచిపోవడం జరిగిందన్నారు. పేద ప్రజలు ఆస్తులు అమ్ముకొని వైద్యం చేయించుకునే పరిస్థితి నెలకొందని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రజలు స్వచ్ఛందంగా పాల్గొని ఓటమి ప్రభుత్వానికి బుద్ధి చెప్పాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షుడు కళ్ళ వెంకటప్ప రెడ్డి, బాబూజీ రెడ్డి, అవుతు పోతిరెడ్డి, నగేష్ రెడ్డి, శేఖర్ రెడ్డి, వంగా సుధాకర్ రెడ్డి, హర్షవర్ధన్ రెడ్డి, ఆళ్ళ శివనాగిరెడ్డి పార్టీ కార్యకర్తలు, గ్రామ ప్రజలు, నాయకులు పాల్గొన్నారు.

# జిల్లా,నగరంలో సంక్షేమ అభివృద్ధి పనుల పురోగతి లో అలసత్వం వద్దు



**గుంటూరు అక్టోబర్ 17 లక్ష్యం ప్రతినిది**

జిల్లాలో ముఖ్యంగా నగరపాలక సంస్థ పరిధిలో వివిధ సంక్షేమ, అభివృద్ధి పనులను త్వరితగతిన పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ అన్స రి య ఆదేశించారు. శుక్రవారం కలెక్టరేట్లో వివిధ శాఖల అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయా శాఖల పనుల పురోగతిని ఆరా తీశారు. నగరపాలక సంస్థ పరిధిలో అమృత్ పథకం కింద 331 కోట్ల రూపాయలతో చేపట్టిన తక్కిలపాడు బుడంపాడు పైప్లైన్ ప్రాజెక్ట్,గోరంట్ల పైపులైన్ ప్రాజెక్టును యుద్ధ ప్రాతిపదిక పైన పూర్తి చేయాలని ఆదేశించారు. అలాగే అంకిరెడ్డిపాలెం,అడవి తక్కెళ్ళపాడు గృహ సముదాయాల్లో మౌలిక సౌకర్యాల కల్పనను పూర్తి చేయాలన్నారు.దీపావళి అనంతరం గృహప్రవేశాలు జరిగేలా చూడాలని కోరారు. రహదారుల నిర్మాణాన్ని పూర్తి చేయాలని ఆదేశించారు.అలాగే వివిధ సంక్షేమ పథకాలను సంపూర్ణంగా లబ్ధిదారులకు చేరేలా సంబంధిత అధికారులు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ అన్స రియ ఆదేశించారు. అభివృద్ధి పనుల నాణ్యత విషయంలో రాజీ పడుద్దని కోరారు.

# విలువల ఆధారంగా నాయకత్వాన్ని పెంపొందించుకోవాలి

## - ఐసీఎస్ఎస్ఆర్-ఎస్ఆర్సీ హానరరీ డైరెక్టర్ ప్రొఫెసర్ బీ. సుధాకర్ రెడ్డి



**చేబ్రోలు అక్టోబర్ 17(లక్ష్యం న్యూస్)::**

విజ్ఞాన్ వర్సిటీలో ఘనంగా ప్రారంభమైన నేషనల్ సెమినార్ విద్య అనేది కేవలం జ్ఞాన సంపాదనకే పరిమితం కాకుండా, విలువల ఆధారంగా నాయకత్వాన్ని పెంపొందించుకోవాలని ఐసీఎస్ఎస్ఆర్%-%ఎస్ఆర్సీ హానరరీ డైరెక్టర్ ప్రొఫెసర్ బీ. సుధాకర్ రెడ్డి అన్నారు. చేబ్రోలు మండలం వడ్లమూడిలోని విజ్ఞాన్ యూనివర్సిటీలో, ఐసీఎస్ఎస్ఆర్%-%ఎస్ఆర్సీ ఆర్థిక సౌజన్యంతో స్కూల్ ఆఫ్ లా అండ్ మేనేజ్మెంట్ స్టడీస్ పరిధిలోని డిపార్ట్మెంట్ ఆఫ్ మేనేజ్మెంట్ స్టడీస్ ఆధ్వర్యంలో "కల్టివేటింగ్ ఎథికల్ బిజినెస్ లీడర్స్" అనే అంశంపై రెండు రోజుల పాటు నిర్వహించనున్న జాతీయ సదస్సును శుక్రవారం ఘనంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమాన్ని "ఎంబెడింగ్ ది సినర్జిటిక్ విజన్ ఆఫ్ ఎస్డీజీఎస్ అండ్ ఇండియన్ నాలెడ్జ్ సిస్టమ్స్ ఇన్ మేనేజ్మెంట్ ఎడ్యుకేషన్ అలైన్డ్ విత్ ఎన్ఈపీ 2020" అనే ఇతివృత్తంతో నిర్వహిస్తున్నారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ప్రొఫెసర్ బీ. సుధాకర్ రెడ్డి మాట్లాడుతూ నేటి యువత వ్యాపార రంగంలోకి అడుగుపెడుతున్నప్పుడు సామాజిక బాధ్యతతో కూడిన నైతిక విలువలే వారికి మార్గదర్శకాలు కావాలని సూచించారు. ఆధునిక మేనేజ్మెంట్ విద్యలో భారతీయ విలువలు, సాంప్రదాయ జ్ఞానం, నైతిక దృక్పథం, సుస్థిరతలను సమన్వయ పరచాల్సిన అవసరాన్ని వివరించారు. భారతీయ జ్ఞాన వ్యవస్థల ఆధారంగా మేనేజ్మెంట్ విద్యలో కొత్త దిశను సృష్టించే ప్రయత్నం జరుగుతోందని, దీని ద్వారా విద్యార్థుల్లో నైతిక వ్యాపార దృక్పథం, సామాజిక బాధ్యత, సుస్థిర అభివృద్ధి లక్ష్యాలపై అవగాహన పెరుగుతుందని తెలిపారు.కార్యక్రమంలో ఉస్మానియా యూనివర్సిటీ మాజీ డీన్ ప్రొఫెసర్ ఏ. సూర్యనారాయణ మాట్లాడుతూ ఆధునిక సంస్థల్లో ఎదురయ్యే నైతిక సమస్యలను ఆచరణాత్మక కోణంలో విశ్లేషించారు. పుదుచ్చేరి యూనివర్సిటీ మేనేజ్మెంట్ స్కూల్కు చెందిన ప్రొఫెసర్ యార్లగడ్డ శ్రీనివాసులు భారతీయ తత్వశాస్త్ర సంప్రదాయాల ప్రాధాన్యతను నైతిక నాయకత్వ అభివృద్ధితో అనుసంధానించి వివరించారు.ఐఐటీ హైదరాబాద్ మేనేజ్మెంట్ విభాగాధిపతి డాక్టర్ ఎం. పి. గణేష్ ఆధునిక అభివృద్ధి తత్వాలతో పాటు ప్రాచీన భారతీయ జ్ఞానాన్ని సమన్వయం చేయడం ఎంత అవసరమో వివరించారు. భారతీయ జ్ఞాన సంప్రదాయాల శాశ్వత విలువలను నేటి గ్లోబలైజ్డ్ వ్యాపార ప్రపంచానికి అన్వయించాల్సిన అవసరాన్ని స్పష్టం చేశారు.కార్యక్రమానికి దేశంలోని వివిధ ప్రాంతాల నుంచి వందకుపైగా ప్రతినిధులు హాజరై తమ పరిశోధన పత్రాలను సమర్పించగా, అనేక



ఇంటరాక్టివ్ సెషన్లు నిర్వహించబడ్డాయి. ఈ సదస్సు మేనేజ్మెంట్ విద్యార్థులకు మాత్రమే కాకుండా పరిశ్రమ నిపుణులు, యువ పరిశోధకులు, సమాజానికి కూడా మేలుచేసే విలువైన వేదికగా నిలిచింది. కార్యక్రమంలో విజ్ఞాన్ వర్సిటీ వైస్ చాన్సలర్ కల్నల్, ప్రొఫెసర్ పీ. నాగభూషణ్, రిజిస్ట్రార్ డాక్టర్ పీఎంవీ రావు, ఆయా విభాగాల డీన్లు, అధిపతులు, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# అమ్మవారి సేవలో తమిళనాడు గవర్నర్





**ఇంద్రకీలాద్రి, లక్ష్యం న్యూస్**

**17 అక్టోబర్ 2025**

ఈరోజు మధ్యాహ్నం శ్రీ కనకదుర్గ అమ్మవారిని తమిళనాడు గవర్నర్ గౌరవనీయులు ఆర్. ఎన్. రవి కుటుంబంతో సహా నైవేద్యం అనంతరం దర్శించుకున్నారు.ఆలయ చైర్మన్ బొర్రా రాధాకృష్ణ, ఈవో వీకే శీనా నాయక్, వేద పండితులు, అర్చకులు, ధర్మకర్తల మండలి సభ్యులు వారిని ఆలయ మర్యాదలతో స్వాగతించారు.శ్రీ అమ్మవారి దర్శనం అనంతరం వేద పండిత ఆశీర్వచనం పండితులు అందించగా, శ్రీ అమ్మ వారి చిత్రపటం, ప్రసాదం ఈవో, చైర్మన్ అందించారు.ఈ కార్యక్రమంలో ధర్మకర్తల మండలి సభ్యులు శ్రీ బడేటి ధర్మారావు, వి. శంకర బాబు, రాఘవ రాజు, సరోజినీ దేవి, శ్రావణి, సరిత, ఎక్స్ అఫిషియో మెంబెర్ ఎల్. దుర్గా ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు. అనంతరం మహా మండపం 6వ అంతస్తులో దాతల సమావేశంలో దాతల తో పాటు గవర్నర్ పాల్గొని, అమ్మవారి అన్న ప్రసాదం స్వీకరించారు.

# దీపావళి పండుగ సందర్భంగా నిరుపేదలకు ఎస్సై అభిమన్యు చేతుల మీదగా బియ్యం పంపిణీ చేశారు.





**ఎన్టీఆర్ జిల్లా (లక్ష్యం న్యూస్)**

నందిగామ సమీపం నవాబుపేట గ్రామ వాస్తవ్యులు స్వర్గీయ పోలిశెట్టి సుధాకర్ స్మరించుకుంటూ భార్య పద్మావతి కుమారులు పోలిశెట్టి వెంకటరావు,పోలిశెట్టి ఉపేంద్ర,పోలిశెట్టి సురేష్ సహకారంతో ఆర్యవైశ్య సంఘ నాయకులు పారేపల్లి సాయిబాబు ఆధ్వర్యంలో ఎస్సై అభిమన్యు చేతుల మీదగాశుక్రవారం నందిగామ పాత బైపాస్ రోడ్డు, గుర్రాల పేట నందు బుడగ జంగాలు డేరాలు వేసుకుని నివసిస్తున్న,నిరుపేదలైన 25 కుటుంబాలకు ఒక్కొక్కరికి 10 కేజీలు చొప్పున సాంబా మసూరి బియ్యం పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఎస్సై అభిమన్యు మాట్లాడుతూ నిరుపేదలైన చదువు అడ్డం కాదని తల్లిదండ్రులు పిల్లల భవిష్యత్తు కోసం ప్రభుత్వ స్కూళ్లకు పంపించమని, పిల్లలు చదువుకుంటే మంచి భవిష్యత్తు ఉంటుందని చదువు ఉంటే ఏదైనా సాధించవచ్చు అని ఉద్యోగాల్లో స్థిరపడతారని మంచి భవిష్యత్తు ఉంటుందని తల్లిదండ్రులు సుఖంగా ఉంటారని పేర్కొన్నారు.అనంతరం ఆర్యవైశ్య సంఘం నాయకులు పారేపల్లి సాయిబాబు మాట్లాడుతూ ఇప్పటికే పేదలకు దసరా దీపావళి సందర్భంగా 310 మందికి ఉచితంగా మంచి బియ్యాన్ని పంపిణీ చేశామని తెలిపారు.ఈ కార్యక్రమంలో పబ్బతి జనార్ధన్, రిల్ స్టార్ బ్యాటరీ షాపు పూర్ణ తదితరులు పాల్గొన్నారు.

# మంగళగిరి రోటరీ సేవలు స్ఫూర్తిదాయకం..!



**మంగళగిరి అక్టోబర్ 17 ( లక్ష్యం న్యూస్ ప్రతినిధి)**

మంగళగిరి వీటిజేఎం అండ్ ఐవీటీఆర్ డిగ్రీ కాలేజీలో రోటరీ క్లబ్ ఆఫ్ మంగళగిరి ఆధ్వర్యంలో మంగళకరం పేరుతో గత నాలుగు రోజుల నుంచి చేతులు లేని దివ్యాంగులకు ఉచితంగా కృత్రిమ చేతులు పంపిణీ కార్యక్రమాన్ని శుక్రవారం స్థానిక గణపతి నగర్లోని ఇందిరానగర్ యూపీహెచ్సీ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ పీ అనూష సందర్శించారు. జర్మనీ టెక్నాలజీతో దివ్యాంగులకు కృత్రిమ చేతులను అమర్చే విధానాన్ని అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆమె మాట్లాడారు. దివ్యాంగులకు రోటరీ ఉచితంగా కృత్రిమ చేతులు అమర్చడం ద్వారా వారు జీవితాల్లో కొత్త వెలుగులు నింపుకొని, మరింత ఆత్మవిశ్వాసంతో జీవన విధానాన్ని మెరుగుపరచుకోవటానికి అవకాశం ఉంటుందన్నారు. రోటరీ కల్పించిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని, ఆత్మవిశ్వాసం ముందు అంగవైకల్యం అడ్డు కాదని సమాజానికి సందేశాన్ని పంపుతూ, అన్ని రంగాల్లో ముందుండి విజయాలను సొంతం చేసుకోవాలన్నారు. రోటరీ క్లబ్ ఆఫ్ మంగళగిరి చేపడుతున్న సేవా కార్యక్రమాలు సమాజానికి స్ఫూర్తిదాయకంగా ఉంటున్నాయన్నారు. భవిష్యత్తులో దెబ్బతిన్న మరందరి జీవితాలలో రోటరీ బంగారు వెలుగులు నింపాలని ఆమె ఆకాంకించారు. రోటరీ అధ్యక్ష కార్యదర్శులు ప్రగడ రాజశేఖర్, నిరంజన్ గుప్తా, ప్రతినిధులు ఇసునూరి అనిల్ చక్రవర్తి, గాజుల శ్రీనివాసరావులకు ఆమె అభినందనలు తెలిపారు.

# ఘనంగా జనసేన నేత బోనబోయిన జన్మదిన వేడుకలు





**గుంటూరు అక్టోబర్ 17 లక్ష్యం ప్రతినిధి**

జనసేన రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బోనబోయిన శ్రీనివాస్ యాదవ్ జన్మదిన వేడుకలు రాత్రి వైభవంగా జరిగాయి. ఉదయం తిరుమల తిరుపతి దేవస్థానంలో స్వామివారి ఆశీస్సులు పొందిన అనంతరం సాయంత్రం, గుంటూరుకు చేరుకున్న శ్రీనివాస్ కు జనసేన నాయకులు,కార్యకర్తలు,వీర మహిళలు, అభిమానులు జేజేలు పలికారు, జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. భారీ ర్యాలీగా అమరావతి రోడ్డులోని గ్రౌండ్ వద్దకు చేరుకున్నారు. అక్కడ ఏర్పాటుచేసిన భారీ బహిరంగ వేదికపై గజమాలతో సత్కరించారు. భారీ కేక్ కట్ చేసి పంచుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నక్క ఆనందబాబు తో పాటు వివిధ ప్రజాప్రతినిధులు, పార్టీల నాయకులు శ్రీనివాస్ కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.2009 లోనే ఆయన ఎమ్మెల్యే కావాల్సి ఉండగా దురదృష్టవశాత్తు కాలేకపోయారన్నారు.అలాగే టిడిపి నేత చిట్టిబాబు, బాలయ్య తదితరులు మాట్లాడారు. కూటమి ప్రభుత్వ హాయంలో ఆయన మరిన్ని ఉన్నత పదవులు అధిరోహించాలని ఆకాంక్షించారు. జనసేన జిల్లా అధ్యక్షులు గాదె వెంకటేశ్వరరావు తో పాటు జనసేన నాయకులు మాట్లాడారు. బోనబోయినకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఆయురారోగ్యాలతో నిండు నూరేళు వర్ధిల్లాలని ఆకాంక్షించారు.

ప్రజా చైతన్యమే...
లక్ష్యం
తెలుగు దినపత్రిక
శనివారం ,18-10-2025

# పెద్దింటి వారి వివాహ కార్యక్రమంలో డాక్టర్ భార్గవరెడ్డి..

**సత్తెనపల్లి,అక్టోబర్ 17(లక్ష్యం న్యూస్):**
సత్తెనపల్లి పట్టణం 10వ వార్డు కౌన్సిలర్ పెద్దింటి వెంకటేశ్వర్లు గోవిందమ్మ ల కుమారుడు దీప్ చంద్ వివాహ కార్యక్రమంలో పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించిన సత్తెనపల్లి నియోజకవర్గ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సమన్వయకర్త డాక్టర్ గజ్జల సుధీర్ భార్గవ రెడ్డి... ఈ కార్యక్రమంలో పట్టణ పార్టీ అధ్యక్షులు సహారా మౌలాలి, రాష్ట్ర వాణిజ్య విభాగం కార్యదర్శి అచ్యుత శివప్రసాద్, రాష్ట్ర మైనార్టీ సెల్ కార్యదర్శి గుంటూరు జానీ, పల్నాడు జిల్లా వైఎస్ఆర్పీపీ ఉపాధ్యక్షులు కుక్కుట్ల శ్రీనివాసరావు, పల్నాడు జిల్లా ఎస్సీ సెల్ ఉపాధ్యక్షులు పెద్దింటి నాగేశ్వరరావు, కౌన్సిలర్ గుజ్జర్లపూడి సతీష్, పట్టణ బీసీ సెల్ అధ్యక్షులు తుమ్మల వెంకటేశ్వర్లు, సిరిగిరి వెంకట్రావు, ప్రకాష్, అనిల్, నాయకులు తదితరులు పాల్గొన్నారు...

## అనుమతి లేని బాణసంచా దుకాణాలపై
# కఠిన చర్యలు తప్పవు



**గుంటూరు అక్టోబర్ 17 లక్ష్యం ప్రతినిధి**
బహిరంగ కూడళ్ళలో బాణసంచా విక్రయాలు చేపట్టే విక్రయదారులు తప్పనిసరిగా అనుమతులు తీసుకోవాలని తూర్పు డిఎస్పి అబ్దుల్ అజీజ్ కోరారు. శుక్రవారం ఆయన మీడియా ప్రతినిధులతో పాత గుంటూరులో మాట్లాడారు. దీపావళి సందర్భంగా బాణసంచా దుకాణాలను ఏర్పాటు చేయడానికి ఈనెల 17 వరకు అనుమతులు ఉన్నాయన్నారు. దరఖాస్తులను పరిశీలించిన అనంతరం అధికారులు అనుమతులు మంజూరు చేస్తారన్నారు. అనుమతించిన వారు కలెక్టర్ ఆదేశాల ప్రకారం ఎడం, ఎడంగా తమ దుకాణాలను ఏర్పాటు చేసుకోవాలన్నారు. అలాగే అనుమతులు తీసుకోకుండా ఎవరైనా దుకాణాలను ఏర్పాటు చేస్తే వారిపై చర్యలు తప్పవని ఆయన హెచ్చరించారు. ఆయా దుకాణాల వద్ద ఎటువంటి ప్రమాదకర పరిస్థితులు ఏర్పడకుండా ఫైర్ ఇంజన్లతో పాటు పోలీసు బందోబస్తు ఏర్పాటు చేశామన్నారు.ప్రధానంగా నాజ్ సెంటర్, మార్కెట్, లాలాపేట తదితర ప్రాంతాల్లో పోలీసుల బందోబస్తు ఉంటుందన్నారు. గుంట గ్రౌండ్ వద్ద కూడా ప్రత్యేకంగా బందోబస్తు ఏర్పాటు చేశామన్నారు. అనధికారికంగా ఎవరైనా దుకాణాలను ఏర్పాటు చేస్తే వారిపై కఠిన చర్యలు తప్ప వని డి.ఎస్.పి అబ్దుల్ అజీజ్ హెచ్చరించారు.

# సుప్రీం కోర్ట్ ప్రధాన న్యాయమూర్తి గవాయి జరిగిన దాడిని ఖండిస్తూ ఎమ్మార్పీఎస్, ఎంఎస్పి, ఎంఎస్ఎఫ్, ఆధ్వర్యంలో నిరసన ర్యాలీ





**నరసరావుపేట అక్టోబర్ 17 (లక్ష్యం న్యూస్)::**
పల్నాడు జిల్లా నరసరావుపేట లోని గడియార స్తంభం నుండి తాసిల్దార్ కార్యాలయం వరకు భారీ ఎత్తున ఎమ్మార్పీఎస్, ఎంఎస్ఎఫ్, ఎం ఎస్ పి, నిరసన ర్యాలీ నిర్వహించారు అనంతరం నరసరావుపేట నియోజకవర్గ ఇన్చార్జ్ చిరుగూరి నాగరాజు మాదిగ మాట్లాడుతూ మహాజన నేత పద్మశ్రీ మంద కృష్ణ మాదిగ ఆదేశాల మేరకు అక్టోబర్ 6వ తారీఖున, భారతదేశ అత్యున్నత న్యాయస్థానం సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి డాక్టర్ బి.ఆర్. గవాయి పై జరిగిన దాడిని ఖండిస్తూ నరసరావుపేట నియోజకవర్గంలోని గడియార స్తంభం అంబేద్కర్ విగ్రహం నుండి తహసీల్దార్ కార్యాలయం వరకు నిరసన ప్రదర్శన ర్యాలీ నిర్వహించి,అనంతరం రెవిన్యూ ఇన్స్పెక్టర్ కి వినతిపత్రం అందజేయడం జరిగింది. నరసరావుపేట పట్టణ కేంద్రంలో నిరసన ర్యాలీ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న ఎం ఎస్ పి పల్నాడు జిల్లా అధ్యక్షులు కనుమూరి కోటేశ్వరావు మాదిగ, పాల్గొని మాట్లాడుతూ సుప్రీం కోర్ట్ చీఫ్ జస్టిస్ బి ఆర్ గవాయి పై దాడి చేసిన న్యాయవాది రాకేష్ కిషోర్ పై సుమోటు గా కేసు నమోదు చేసి అరెస్ట్ చేయాలనీ, ఈ దాడి వెనుక వున్న శక్తులను బయటకు రావాలంట్టే ప్రజాస్వామ్య విలువులు కలిగి, సామాజిక న్యాయ దృక్పధం కల్గిన సుప్రీం కోర్ట్ మాజీ న్యాయమూర్తులతో కమిటీ వేసి విచారణ జరిపించాలని, భవిష్యత్ లో ఇలాంటి సంఘటనలు ఎప్పుడు, ఎక్కడ జరగకుండా జాగ్రత్తలు తీసుకోవాలని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమానికి కలపాల చరణ్ మాదిగ, ఎంఎస్ఎఫ్ టౌన్ అధ్యక్షులు ఉట్టి మహేంద్ర మాదిగ ఎం ఎస్ ఎఫ్ టౌన్ ఉపాధ్యక్షులు ఎస్.కె హేజున్, ఎంఎస్ఎఫ్ టౌన్ నాయకులు కుర్రు సంపత్ మాదిగ, ఎంఎస్ఎఫ్ టౌన్ ప్రధాన కార్యదర్శి అన్నం హర్ష మాదిగ,ఎంఎస్ఎఫ్ టౌన్ కార్యవర్గ సభ్యులు కిట్టు రజిక ఎం ఎస్ పి టౌన్ అధ్యక్షులు, ఈ కార్యక్రమంలో మాదిగ, మాదిగ ఉపకులాల విద్యార్థులు మహిళలు నాయకురాలు ఈ కార్యక్రమంలో తదితరులు పాల్గొన్నారు.

# ప్రత్తిపాటి శరత్ పుట్టినరోజుసందర్భంగా వీరాంజనేయ స్వామి దేవస్థానంలో ప్రత్యేక పూజలు




**నాదెండ్ల అక్టోబర్ 17 లక్ష్యం న్యూస్**
మండలం లోని గణపవరం గ్రామంలో వేంచేసి ఉన్న వీరాంజనేయ స్వామి దేవస్థానం నందు మాజీమంత్రి, శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు తనయులు ప్రత్తిపాటి శరత్ పుట్టిన రోజు సందర్భంగా టీడీపీ నాయకులు నన్నపనేని టరిష్ ఆధ్వర్యంలో దేవస్థానం లో ఏర్పాటుచేసిన ప్రత్యేక పూజ కార్యక్రమాలలో ప్రత్తిపాటి వెంకట కుమారి పాల్గొని పూజలు నిర్వహించరు. అనంతరం అయ్యప్ప స్వామి మాలధారులకు ఏర్పాటు చేసిన బిక్ష కార్యక్రమాన్ని ప్రత్తిపాటి వెంకట కుమారి చేతుల మీదుగా ప్రారంభించరు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు నెల్లూరి సదాశివరావు, మార్కెట్ యార్డ్ చైర్మన్ షేక్ టీడీపీ కరీముల్లా, మున్సిపల్ చైర్మన్ షేక్ రఫాని, మున్సిపల్ ఫ్లోర్ లీడర్ గంగా శ్రీనివాసరావు, సొసైటీ చైర్మన్ పెంట్యాల శేషయ్య, టీడీపీ నాయకులు వలేటి హిమవంతరావు, పెదవల్లి రామారావు, కాట్రూ శ్రీను, సలిసం శ్రీను, గుంటు కోటి, దొడ్డ చైతన్య, శ్రీనివాసరావు , ముఖ్య నాయకులు, దేవస్థానం కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# హాండ్స్ అఫ్ కంపాషన్ టార్గెటెడ్ ఇంటర్వెన్షన్ సంస్థ వారి ఆధ్వర్యంలో హెచ్ఐవి/ఎయిడ్స్, పై సైకిల్ ర్యాలీ





**నరసరావుపేట అక్టోబర్ 17 (లక్ష్యం న్యూస్)::**
ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఎయిడ్స్ నియంత్రణ సంస్థ వారి ఆదేశముల మేరకు పల్నాడు జిల్లా వైద్య ఆరోగ్య శాఖ,జిల్లా ఎయిడ్స్ నివారణ మరియు నియంత్రణ సంస్థ, హాండ్స్ అఫ్ కంపాషన్ టార్గెటెడ్ ఇంటర్వెన్షన్ వారి సుఖవ్యాధులు మరియు హెచ్ఐవి/ఎయిడ్స్, పై అవగాహన కార్యక్రమం నరసరావుపేట లోని మున్సిపాల్ గర్ల్స్ హై స్కూల్ లో సైకిల్ ర్యాలీ ద్వారా అవగాహన కల్పించడం జరిగింది. ఈ కార్యక్రమానికి హాండ్స్ అఫ్ కంపాషన్ సిబ్బంది ప్రాజెక్ట్ మేనేజర్ ఎం ఉదయరాజు ఔట్రీచ్ వర్కర్ డి మేరీ విజయరజని పాల్గొనటం జరిగింది. ర్యాలీ ద్వారా ప్రజలలో హెచ్ఐవి/ఎయిడ్స్ పై అవగాహనా ,మరియు హెచ్ఐవి/ఎయిడ్స్ వ్యాధి ఎలా వస్తుంది, ఎలా వ్యాపించదు, హెచ్ఐవి/ఎయిడ్స్ రాకుండా ఎటువంటి జాగ్రత్తలు తీసుకోవాలి, హెచ్ఐవి/ఎయిడ్స్ వ్యాధిగ్రస్తుల పట్ల వివక్షత చిన్న చూపు లేకుండా ఎలాగా సమాజములో అందరూ కలిసి జీవించాలి, మూడ నమ్మకాలు, హెచ్ఐవి/ఎయిడ్స్ ఏక్ట్ 2017, టోల్ ఫ్రీ నెంబర్ 1097 గురించి తెలియజేశారు . ప్రతి ఒక్కరు వారి హెచ్ఐవి స్థితిని తెలుసుకొని ఉండాలని పిలుపు నిచ్చారు. మీకు తెలిసిన విషయాలు ఇతరులకు తెలియజేయటం, చర్చించటము ద్వారా హెచ్ఐవి ఎయిడ్స్ పై అపోహలు మరియు అనుమానాలు నిర్మూలించవచ్చని ర్యాలీ ద్వారా చెప్పటం జరిగింది.

# ప్రజా సమస్యల పరిష్కార వేదికలో శాసనసభ్యులు కన్నా



సమస్యా వినతి పత్రాలను స్వీకరిస్తున్న కన్నా.....

సత్తెనపల్లి,అక్టోబర్ 17(లక్ష్యం న్యూస్): గుంటూరు కార్యాలయం లో ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో పాల్గొన్న సత్తెనపల్లి నియోజకవర్గ శాసన సభ్యులు కన్నా లక్ష్మీ నారాయణ.. ప్రజలు తాము ఎదుర్కొంటున్న సమస్యలపై శాసనసభ్యులు కన్నాకు వినతి పత్రాలు అందించారు. ప్రజల నుండి నేరుగా ఫిర్యాదులను శాసనసభ్యులు కన్నా స్వీకరించారు..గత ప్రభుత్వం మాదిరిగా కాకుండా ప్రజలకు అందుబాటులో ఉండి సమస్యలు పరిష్కరిస్తామని కన్నా భరోసా ఇచ్చారు ... ఈ సందర్భంగా ప్రజలు నా దృష్టికి పలు సమస్యలు తీసుకొచ్చారని కన్నా తెలియజేశారు. సమస్యల తక్షణ పరిష్కారానికి కన్నా అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. అందరి సమస్యలు పరిష్కరిస్తామని కన్నా హామీ ఇచ్చారు..

# జిల్లా మహిళా మరియు శిశు సంక్షేమ శాఖ లో సక్రమంగా పనిచేయాలి

## - జిల్లా కలెక్టర్ కృతిక శుక్లా





**నరసరావుపేట అక్టోబర్ 17 (లక్ష్యం న్యూస్)::**
జిల్లాలోని మహిళా మరియు శిశు సంక్షేమ శాఖను సక్రమంగా పనిచేసేలా చూడాలని, అవసరాన్ని బట్టి పిల్లలను, గర్భవతులను, బాలింత లను రోజువారి కార్యక్రమా లను సక్రమంగా ప్రభుత్వ నిర్దేశిత ప్రకారం జరిగేలా చూడాలని ఆదేశించారు. జిల్లా కలెక్టర్ జిల్లా మహిళా మరియు శిశు సంక్షేమ శాఖ వారితో శాఖా పరమైన సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మహిళా మరియు శిశు సంక్షేమ శాఖ యొక్క పనితీరు మెరుగుపరుచుకోవాలని రోజు వారి విధులు ఎప్పటికప్పుడు సరి చూసుకోవాలని ముఖ్యంగా టీనేజ్,ప్రెగ్నెన్సీ, బాల్యవా హాలు జిల్లాలో ఎక్కువగా ఉన్నందున వాటిని తగ్గించుటకు లోప పోషణకు గురి అయిన పిల్లల్ని గుర్తించి వారి యొక్క గృహ సందర్శన ద్వారా సరైన పోషకాహారం యొక్క ప్రాముఖ్యత గురించి అవగాహన కల్పించ వలసిందిగా ప్రీస్కూల్ హాజరు పెంచవలసిందిగా మరియు జిల్లాలోని ఖాళీ పోస్టులను భర్తీ చేయవలసిందిగా జిల్లాలోని సిడిపిఓ లకు సూపర్వైజర్లకు ఆదేశించడం జరిగింది. ఈ సమీక్ష సమావేశం నకు జిల్లా మహిళా మరియు శిశు సంక్షేమ మరియు సాధికారత అధికారిని ఎం. ఉమాదేవి బాల సంక్షేమ సమితి కార్యాలయ సభ్యులు సౌరిరాజు, వన్ స్టాప్ సెంటర్ కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు. వివిధ ఐసిడిఎస్ ప్రాజెక్టుల కు సంబంధించిన సిడిపివోలు కాంత కుమారి,శ్రీలత, శాంత కుమారి ,అపరంజి జోష్న , వెంకటరమణ,రాజేశ్వరి అందరూ పాల్గొన్నారు.

# ఘనంగా మాదిరెడ్డి శ్రీనివాస రెడ్డి గారి జన్మదిన వేడుకలు.




లక్ష్యం,రాజుపాలెం.– వైయస్ జగన్ వీర అభిమాని వైఎస్ఆర్ పార్టీ సీనియర్ నాయకులు మాదిరెడ్డి శ్రీనివాసరెడ్డి గారి జన్మదిన వేడుకలు పురస్కరించుకొని రాజుపాలెం మండలం కొండమోడు పరిధిలోని వీరమ్మ కాలనీలో దీనమ్మ అండ్ రూరల్ డెవలప్మెంట్ సొసైటీ నిర్వహిస్తున్న అనాధ పిల్లల వృద్ధులఆశ్రమంలో శుక్రవారం మధ్యాహ్నం పూట చిన్నారులు వృద్ధులు మధ్య కేక్ కట్ చేసి ఆయనకి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు అనంతరం ఆయన ఏర్పాటు చేసిన అన్నదానాన్ని ఆశ్రమంలో ఉన్న చిన్నారులకు వృద్ధులకు వితరణ చేశారు ఈ కార్యక్రమంలో నల్ల మేకల నాగయ్య, తిరుగువీదులవెంకటేశ్వర్లు, షేక్ హుస్సేన్ ,వంకదారు శివకాంత్, షేక్ సైదా, దూదేకుల శ్రీను భాష, షేక్ నాగుల్ నబి, పాలగిరి పూర్ణ శంకర్ రెడ్డి, నర్రా కనకారావు తదితరులు పాల్గొన్నారు

# దారా గురునాధం కు నివాళులర్పించిన ముప్పాళ్ళ



**మంగళగిరి అక్టోబర్ 17 ( లక్ష్యం న్యూస్ ప్రతినిధి)**

ఆత్మకూరు గ్రామంలో సిపిఐ సీనియర్ నాయకులు గ్రామ మాజీ సిపిఐ కార్యదర్శి దారా గురునాథం అనారోగ్య కారణంగా శుక్రవారం మృతి చెందారు. ఆయన భౌతిక కాయానికి సిపిఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి ముప్పాళ్ళ నాగేశ్వరరావు పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. గ్రామంలో పార్టీ అభివృద్ధికి తను చేసిన కృషి మరువలేనిదని, గ్రామంలో పింఛన్లు ఇప్పించడం, గ్రామంలో సమస్యలు ఏమైనా ఉంటే వాటిని పరిష్కరించేంతవరకు తాను పోరాడే వారిని అన్నారు. అందరితో ఆప్యాయంగా ఉంటూ మంచి వ్యక్తిగా తనకంటూ ప్రత్యేకమైన స్థానాన్ని సంపాదించుకున్నాడని తెలిపారు. అంత్యక్రియలు శనివారం ఉదయం 11 గంటలకు ఆత్మకూరు గ్రామంలోని వారి నివాసం వద్ద నుంచి అంతిమయాత్ర బయలుదేరుతుందని వారి కుటుంబ సభ్యులు తెలిపారు. నివాళులర్పించిన వారిలో సిపిఐ జిల్లా కార్యదర్శి కోట మాల్యాద్రి, జిల్లా సహాయ కార్యదర్శి చిన్ని తిరుపతయ్య, నియోజకవర్గ సహాయ కార్యదర్శిలు కంచర్ల కాశయ్య, యార్లగడ్డ వెంకటేశ్వరరావు,



మండల కార్యదర్శి జాలాది జాన్ బాబు, పట్టణ కార్యదర్శి అన్నవరపు ప్రభాకర్, జాలాది విజయేందర్ రావు, జవ్వాది సాంబశివరావు, కాబోతు ఈశ్వరరావు, గుర్రంకొండ సత్యానందం, చిన్ని సత్యనారాయణ, నందం బ్రహ్మేశ్వరరావు, సాంబశివరావు, ఆకురాతి శ్రీనివాసరావు, నందం చిన్న, జాలాది నవీన్,గోలి కృష్ణ, గజవల్లి వెంకటకృష్ణ, జాలాది చైతన్య, దార మధుసూదనరావు, జాలాది నాగరాజు, గ్రామ శాఖ నాయకులు కార్యకర్తలు నివాళులర్పించారు.

# టపాసుల తాత్కాలిక షాపులు ఏర్పాటుకు స్థల పరిశీలన..



:స్థలాన్ని పరిశీలిస్తున్న ఆర్డీవో, కమీషనర్, తహశీల్దార్, టౌన్ సీఐ,ఫైర్ ఆఫీసర్ లు.

**సత్తెనపల్లి,అక్టోబర్ 17(లక్ష్యం న్యూస్):**
సత్తెనపల్లి రెవెన్యూ డివిజన్ అధికారి రమణ కాంత్ రెడ్డి, తహశీల్దార్ చక్రవర్తి, మున్సిపల్ కమిషనర్ నంబూరి ఆనంద కుమార్, సిఐ నాగమల్లేశ్వరరావు, ఫైర్ డిపార్ట్మెంట్ వారితో కలసి శుక్రవారం సత్తెనపల్లి పట్టణంలో దీపావళి టపాసుల తాత్కాలిక షాపులు ఏర్పాటు కొరకు స్థల పరిశీలన చేశారు. పట్టణంలోని తారక రామసాగర్ ఎదురుగా ఉన్న ఖాళీ స్థలంలో షాపులు ఏర్పాటు కొరకు, పార్కింగ్ కొరకు, ఎటువంటి అవాంఛనీయ సంఘటన జరగకుండా ,ఎలాంటి ప్రమాదములు జరగకుండా ఉండే విధంగా షాపులు ఏర్పాటు చేసుకోవాలని వారు, వ్యాపార నిర్వహకులకు సూచించారు. ప్రజలు ప్రశాంత వాతావరణంలో దీపావళిని జరుపుకోవాలని షాపుల యజమానులకు తగు సలహాలు, సూచనలు చేశారు.

# బ్రెస్ట్ క్యాన్సర్ ని ముందస్తు గుర్తింపుతో

## నివారించవచ్చు -డాక్టర్ వేములప్రియాంక




**తెనాలి అక్టోబర్17(లక్ష్యంన్యూస్)**

ప్రపంచ బ్రెస్ట్ క్యాన్సర్ అవగాహన మాసోత్సవం సందర్భంగా పట్టణ ప్రాథమికఆరోగ్యకేంద్ర వైద్యాధికారిణి డాక్టర్ వేముల ప్రియాంక ఆధ్వర్యంలో అవగాహన ర్యాలీని ఆరోగ్యసిబ్బంది, విద్యార్థులచే నిర్వహించడం జరిగింది.ప్రపంచఆరోగ్యసంస్థ 1985వ సంవత్సరము నుండి ప్రతి సంవత్సరం అక్టోబర్ మాసంనందు పింక్ మాసంగా, పింక్ రిబ్బన్ గుర్తుగా నివారణ చర్యలగురించి తెలియజేయడంజరుగుతుంది.ఆడవారిలో రొమ్ముక్యాన్సర్ 40-50 సంవత్సరముల మధ్య ఎక్కువగా ముందస్తు చిహ్నములను గుర్తించకపోవడం వలన ఎక్కువగా మూడవ దశలోకి వెళ్లడం జరుగుతుందన్నారు. మూడవ దశలోనికి వెళ్ళిన తర్వాత ఆ అవయములను తొలగించడం జరుగుతుందని తద్వారా కుటుంబంలో అపోహల వలన భార్యాభర్తల మధ్య వివాదములతో కుటుంబములు విచ్ఛిన్నమవుతున్నట్లు తెలియుచున్నది. కనుక ప్రతి స్త్రీ బెస్ట్ లో ఏమైనా గడ్డలుకానీ,ఎలర్జీ కానీ ఉన్నట్లయితే వెంటనే వైద్యాధికారులను సంప్రదించి తక్కువ సమయంలో చికిత్స పొందినట్లయితే పూర్తిగా నివారించుకోవచ్చు అన్నారు. బ్రెస్ట్ లకు గడ్డలు కానీ ఏమైనా అనుమానం ఉన్నట్లయితే భర్తకు, కుటుంబసభ్యులకు వైద్యులు కౌన్సిలింగ్ ద్వారా వివరించనున్నట్లు తెలిపారు. ఈ అవగాహనర్యాలీలో ట్రైబల్ గిరిజన సంక్షేమ గురుకుల వసతి గృహడ్రాయింగ్ టీచర్ ఏ.అరుణకుమారి,జి.అనిల్ కుమార్, ఆరోగ్య విస్తరణాధికారిఅందెబాలచంద్రమౌళి, తెనాలిపట్టణసబ్ యూనిట్ అధికారి శ్రీకంఠఉమాకాంత్, ఎస్.హెచ్ఐ జి. రవికుమార్,సూపర్వైజర్స్ బండారుమల్లేశ్వరరావు, తిరువీధుల రామప్రసాద్, ఏఎన్ఎంలు ఆశా కార్యకర్తలు తెనాలిమలేరియా,ఫైలేరియా సిబ్బంది పాల్గొన్నారు. ఈ అవగాహన ర్యాలీని శివాజీచౌక్ వరకునిర్వహించి మానవహారంగాఏర్పడి క్యాన్సర్ ని నివారిద్దాం, అవగాహన కల్పిద్దాం, క్యాన్సర్ నుంచి రక్షణ పొందడంవంటి నినాదములతో ప్రజలకు అవగాహన కలిగించడంజరిగినది.

# కరాటే గ్రాండ్ బెల్ట్ ఎగ్జామ్ బ్రోచర్‌ను ఆవిష్కరించిన ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య)



ఈ నెల(అక్టోబర్) 26వ తేదీన జగ్గయ్యపేట పట్టణంలోని కోదాడ రోడ్డులో గల తపోవన్ విద్యాలయం నందు నిర్వహించబడనున్న కరాటే గ్రాండ్ బెల్ట్ ఎగ్జామ్ కు సంబంధించిన బ్రోచర్‌ను శాసనసభ్యులు శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య) వారి నివాసంలో ఆవిష్కరించారు.ఈ కార్యక్రమంలో జిల్లా తెలుగు వాణిజ్య విభాగ కార్యదర్శి గుత్తా సురేష్, తపోవన్ స్కూల్ ప్రిన్సిపల్ మందడపు సుధీర్, డైరెక్టర్ మందడపు రాధాకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# కిశోర బాలికల్లో రక్త హీనత అవగాహనపై శిక్షణా కార్యక్రమం

## డా. కే. ఎల్. రావు కృషి విజ్ఞాన కేంద్రం, గరికపాడు




ప్రోగ్రామ్ కోఆర్డినేటర్ డాక్టర్. ఎం. రవి కిషోర్, ప్రోగ్రాం కోఆర్డినేటర్ అధ్యక్షతన గృహ విజ్ఞాన శాస్త్రవేత్త డాక్టర్. ఆర్. ప్రభావతి విస్తరణ విభాగాలకు సంబంధించిన సింబ్బందికి కిశోర బాలికల్లో రక్త హీనత అవగాహనపై శిక్షణా కార్యక్రమం స్త్రీ మరియు శిశు సంక్షేమ భవనం, నందిగామలో నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఆమె కిశోర బాలికల్లో రక్త హీనత, కారణాలు, రక్త హీనత రకాలు, రక్తహీనత ను రూపుమాపడానికి తీసుకోవలసిన పోషక ఆహారం గురించి వివరించడం జరిగింది. అంతే కాకుండా ప్రతి ఒక్కరు పోషక టోటల పెంపకం చేపట్టి ఎవరి కూరగాయలు వారే సహజ ఎరువులను ఉపయోగించి కుటుంబమంతటికి కావలసిన పోషక అవసరాలను భర్తీ చేసుకోవాలి అని సూచించడం జరిగింది. ఈ కార్యక్రమానికి 65 మంది విస్తరణ సిబంది, అంగన్వాడీ సూపర్ వైజర్స్, నాచురల్ ఫార్మింగ్ సిబ్బంది తదితరులు పాల్గొనడం జరిగింది.

# హత్య కేసులో ముద్దాయిని అరెస్టు చేసిన త్రీటౌన్ పోలీసులు



తెనాలి అక్టోబర్17(లక్ష్యం న్యూస్) పట్టణంలోని చెంచుపేటలో అత్యంత దారుణంగా జుటూరి తిరుపతిరావుని హత్య చేసిన కేసులో ముద్దాయి గండికోట వెంకట సుబ్బారావును అరెస్టు చేసినట్లు డిఎస్పి బి. జనార్ధన్ రావు తెలిపారు. మృతుని భార్య ఇందిర ఇచ్చిన ఫిర్యాదు మేరకు గాలింపు చర్యలు చేపడుతున్న పోలీసులు సోమసుందర పాలెం కాలువకట్ట రోడ్ లో ముద్దాయి వస్తుండగా అరెస్ట్ చేసినట్లు తెలిపారు. శుక్రవారం స్థానిక త్రీ టౌన్ పోలీస్ స్టేషన్లో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో డిఎస్పి జనార్ధన్ రావు వివరాలు తెలిపారు.గత రెండు రోజుల క్రితం చెంచుపేటలోని మాజీ ఎమ్మెల్యే బజార్లో అమృతలూరు మండలం కోడి తాడిపర్రు గ్రామానికి చెందిన. జుటూరి తిరుపతిరావును కొబ్బరికాయల కత్తితో అత్యంత దారుణంగా గండికోట వెంకటసుబ్బారావు నరికి చంపిన సంఘటన కలకలం సృష్టించింది.ఈ నేపథ్యంలో జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు పోలీసు బృందాలు గాలింపు చర్యలు చేపట్టిన తరుణంలో సోమ సుందరిపాలెం కాలువ కట్ట రోడ్లో వస్తున్న ముద్దాయి గండికోట వెంకట సుబ్బారావును పోలీసులు అరెస్టు చేసినట్లు డిఎస్పి జనార్ధన్ రావు తెలిపారు. జ్వరంతో ఉన్న తిరుపతిరావు 15 రోజుల క్రితం భార్యతో కలిసి పినపాడులో ఉన్న తన పెద్ద కుమార్తె గండికోట దుర్గ ఇంటికి వచ్చారని డీఎస్పీ చెప్పారు. ఈ క్రమంలో 14వ తేదీ ఉదయం 9:30 గంటలకు కూరగాయలు, టిఫిన్ తీసుకువస్తానని ఇంటి నుండి వెళ్లిన నేపథ్యంలో గండికోట వెంకట సుబ్బారావు తిరుపతిరావును అనుసరించి తనతో తెచ్చుకున్న కొబ్బరికాయలను నరికే కత్తితో విచక్షణ రహితంగా నరికి పారిపోయాడని చెప్పారు.ఈ నేపథ్యంలో మృతుడి భార్య ఇందిర ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు బృందాలుగా ఏర్పడి వెతుకుతున్న తరుణంలో సోమ సుందరపాలం కాలువ కట్ట రోడ్లులో వస్తున్నాడని సమాచారంతో సుబ్బారావుని పట్టుకుని అరెస్ట్ చేసినట్లు చెప్పారు. ఆయన వద్ద హత్యకు వినియోగించిన కొబ్బరి బోండాల కత్తి,రక్తపు మరకలతో ఉన్న చొక్కాను స్వాధీన పరుచుకున్నామని చెప్పారు. ముద్దాయిని కోర్టులో హాజరు పరుస్తున్నట్లు డిఎస్పీ జనార్ధన రావు తెలియజేశారు.సమావేశంలో సిఐ సాంబశివరావు ఎస్సైలు పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

# బిజెపి అధికార ప్రతినిధులు, మీడియా ప్యానలిస్టులకు కార్యశాల

**గుంటూరు అక్టోబర్ 17(లక్ష్యం న్యూస్)::**

బిజెపి అధికార ప్రతినిధులు, మీడియా ప్యానలిస్టులకు కార్యశాలముఖ్య అతిధిగా హాజరైన బిజెపి ఎపి అధ్యక్షులు %జూజఅ% మాధవ్, మంత్రి %ఎ%.సత్యకుమార్ యాదవ్, రాజ్యసభ సభ్యులు పాకా సత్యనారాయణ, 20సూత్రాల కమిటీ చైర్మన్ లంకా దినకర్, తెలుగు , సంస్కృత అకాడమీ చైర్మన్ ఆర్ డి విల్సన్, రాష్ట్ర ముఖ్య అధికార ప్రతినిధి వల్లూరు జయప్రకాష్, రాష్ట్ర మీడియా ఇంఛార్జి కిలారు దిలీప్, ఇతర నేతలుపివిఎన్ మాధవ్.. బిజెపి ఎపి అధ్యక్షులు మన స్వదేశీ ఉద్యమాన్ని మరింత గా ప్రజల్లోకి తీసుకు వెళ్లాలి మన పార్టీ ఆలోచనలు, అభిప్రాయాలు ను ప్రజలకు వివరించాలి ప్రజాస్వామ్యం లో నాలుగో స్తంభం కనిపించని సింహంనిష్ఠాతులు అయిన వారు వివిధ అంశాలను వివరిస్తారుచర్చ ఏవిధంగా చేయాలి, సబ్జెక్టు పై ఎలా అవగాహన పెంచుకోవాలి లో తెలుసుకోవాలిమన వాణి ని మరింత ముందుకు తీసుకు వెళ్లాలిఈ శతాబ్ది ఉత్సవాలు సమయంలో సంఘ్ పై బురద జల్లే వారికి గట్టిగా సమాధానం ఇవ్వాలి ఆర్.యస్.యస్. పని తీరు తెలుసుకుని ఎంతో మంది మహనీయులు భాగస్వామ్యులు అయ్యారునేటికీ ఆర్. యస్ యస్ అంటే చాలా మందికి తెలియదు అందుకే ప్రపంచానికి, నేటి తరానికి ఆ గొప్పతనం వివరించాలి
దేశంలో ఎమర్జెన్సీ రోజులకు వ్యతిరేకంగా మరో స్వాతంత్ర్య పోరాటం చేశాంవికసిత్ భారత్, వికసిత్ ఎపి కోసం అందరం కలిసి పని చేయాలిఆత్మ నిర్భర్ భారత్ కోసం ఎలా పని చేయాలో మోడీ దిశానిర్దేశం చేశారుచిన్న, మధ్యతరగతి, సూక్ష్మ పరిశ్రమలు అభివృద్ధి చెందాలిస్వయం సమృద్ధి కి గొప్ప చిహ్నం.. కరోనాకి మనం వ్యాక్సిన్ చేసి ప్రపంచ దేశాలకు అందించాంబియస్.యన్.యల్ 4జి ద్వారా






టెలికం రంగంలో విప్లవాత్మక మార్పులు తెచ్చాంమన రక్షణ రంగం లో కూడా స్వయం సమృద్ధి సాధించేలా అడుగులు వేశాంప్రపంచ దేశాల్లో బారత్ కు ప్రత్యేక గుర్తింపు వచ్చిందంటే అది మోడీ వల్లే సాధ్యమైంది అన్ని అంశాల్లో మన దేశం ఒకరి పై ఆధార పడకుండా స్వయం ప్రతిపత్తి గా నిలిపారు మోడీ ఓకల్ ఫర్ లోకల్ అనిమోడి ఇచ్చిన పిలుపును అందరూ స్వాగతిస్తున్నారు దేశం పట్ల మన ధక్పథం , మన ఆలోచనలు ప్రజలకు చెప్పాలి సూపర్ జియస్టీ, సూపర్ సేవింగ్స్ సభలో మోడీ పాల్గొన్నారు
జియస్టీ ధరల తగ్గింపు వల్ల కలిగే ప్రయోజనాలు ను ప్రజల్లోకి తీసుకెళ్లాలి ఈ అంశాలపై ముందు మనం అవగాహన. చేసుకోవాలి మన రాష్ట్రానికి పది లక్షల కోట్లు పెట్టుబడులు వచ్చాయి ఎపి అభివృద్ధి కి, అమరావతి, పోలవరం పూర్తి కి కేంద్రం సహకారం ఇస్తుంది గ్రీన్ ఎనర్జీ కోసం గ్రిడ్ లను ఏర్పాటు చేస్తున్నారు క్రూడ్ ఆయిల్ విషయంలో ఇతర దేశాల పై ఆధారపడకుండా కొంతవరకు మనమే తయారు చేసుకోవచ్చు విశాఖ లో డేటా సెంటర్లు ఏర్పాటు అవుతున్నాయి ఎపి త్వరలోనే ప్రపంచ వ్యాప్తంగా గ్లోబల్ హబ్ గా మారుతుంది డబుల్ ఇంజన్ సర్కారు వల్ల జరిగే మేలు ఏమిటో ప్రజలు చూస్తారు అనేక పరిశ్రమలు రాష్ట్రానికి వచ్చాయి, వస్తున్నాయికేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేసే పథకాలు, అభివృద్ధి గురించి అధికార ప్రతినిధులు అవగతం చేసుకోవాలి రాష్ట్రంలో పెద్ద ఎత్తున, ఉద్యగ, ఉపాధి అవకాశాలు రాబోతున్నాయి వరల్డ్ క్లాస్ క్యాపిటల్ నిర్మాణం కోసం మోడీ పునప్రారంభం చేశారుమనం కూడా ఆ రాజధాని నిర్మాణం లో భాగస్వామ్యం కావాలి రాష్ట్రం లో గత ప్రభుత్వం వల్ల ప్రజలు ఇబ్బందులు పడ్డారుఇప్పుడు కూడా మేము మళ్లీ వస్తాం , చంపేస్తాం అని బెదిరిస్తున్నారు ఇలా చేసినందుకే 11 సీట్లకే పరిమితం చేసినా వారిలో మార్పు లేదు మెడికల్ కాలేజ్ ల అంశాన్ని వివాదం చేస్తున్నారు.. తిప్పి కొట్టాలి విశ్వనాధ సత్యనారాయణ చరిత్ర, విశిష్టత గురించి ప్రజలకు చెప్పాలి ప్రతి జిల్లాల్లో ఉన్న ఇటువంటి మహనీయులు చరిత్ర ను నేటి తరానికి చెప్పాలి కాంగ్రెస్ పాలనలో అవినీతి అడ్డగోలుగా జరిగింది మోడీ పాలనలో అభివృద్ధి కేరాఫ్ అడ్రెస్ గా మారింది ఇలా ప్రతి అంశాన్ని క్షుణ్ణంగా పరిశీలించి ప్రజల్లోకి తీసుకు వెళ్లాలి

# పత్రికా రంగంపై దాడి ప్రజాస్వామ్యం కి సిగ్గుచేటు

### - పత్రికా రంగాలలో ప్రింట్ అండ్ మీడియా, విలేకరుల పై మరియు సంస్థలపై దాడి అమానుషం ఏపీ బీసీ సంక్షేమ సంఘం

**నరసరావుపేట అక్టోబర్ 17 (లక్ష్యం న్యూస్)::**

పల్నాడు జిల్లా నరసరావుపేట స్థానిక పెద్ద చెరువులో బీసీ సంక్షేమ సంఘం కార్యాలయంలో, రాష్ట్ర అధికార ప్రతినిధి బాదుగున్నల శ్రీను మాట్లాడుతూ దేశంలో ఫోర్త్ ఎస్టేట్ గా ఉన్న పత్రికరంగ సంస్థలపై దాడులు చేయటం అనేది అమానుషమని, ఏ రాజకీయ పార్టీలైన అధికారంలో ఉన్నప్పుడు, ప్రజలకు ప్రభుత్వానికి మధ్య వారధిగా, ఫోర్త్




ఎస్టేట్ గా పిలవబడుతున్న, అన్ని పత్రికలకు సంబంధించిన విలేకరులు లేదా పత్రిక సంస్థలు దాడి చేయడం అనేది మంచి సంప్రదాయం కాదని ఇప్పుడున్న కూటమి ప్రభుత్వంలో గాని గతంలో ఉన్న వైసిపి పార్టీ అధికారంలో ఉన్నప్పుడు గానీ, భవిష్యత్తులో ఏ రాజకీయ పార్టీ అధికారంలోకి వచ్చినా కూడా, పత్రిక విలేకరులు పై దాడి చేయడం వారిపై అక్రమ కేసులు పెట్టడం,సభ్య సమాజం లో సరైన విధానం కాదని పలు పత్రికా రంగంలో ఉన్న ఏ సంస్థ పైన, అయినా దాడులు గాని, అక్రమ అరెస్టులు గాని చేయటం అనేది సరైన విధానం కాదని, ఈ దాడులు చేసే సాంప్రదాయాన్ని బీసీ సంక్షేమ సంఘం ఖండిస్తుంది, అని కొని ఆడినారు ఈ కార్యక్రమంలో యువజన నాయకులు సుతారం విశ్వేశ్వరరావు, మండల అధ్యక్షులు నాగారపు గురు ఆంజనేయులు, కృష్ణ బలిజ సంఘం నాయకులు మామిడాల గిరిబాబు, అన్నం శ్రీనివాస్, భత్తుల వీరవెంకట రాజశేఖర్, అల్లూరి శేఖర్, దమ్మాటి మల్లికార్జున, తన్నీరు వెంకటేశ్వర్లు, తదితర బీసీ నాయకులు పాల్గొన్నారు.

# హెూల్ సేల్ ధరలకే బాణసంచా విక్రయం ఆర్ ఆర్ ఆర్ ఫైర్ వర్క్స్

## డిపో రోడ్డు ఎదురుగా, గౌతమబుద్ధ రోడ్డు,

**మంగళగిరి అక్టోబర్ 17 ( లక్ష్యం న్యూస్ ప్రతినిధి)**

దీపావళి పండుగ సందర్భంగా మంగళగిరి గౌతమబుద్ధ రోడ్డులోని ఆర్ ఆర్ ఆర్ ఫైర్ వర్క్స్ సంస్థ వినియోగదారుల కోసం ప్రత్యేక ఆఫర్లను ప్రకటించింది. అన్ని రకాల పటాకులు, రాకెట్లు, కాంపెసీన్ టాపాసులు, ఫ్యాన్సీ ఫౌంటెన్లు, సౌండ్ బాంబులు, కలర్ షాట్లు వంటి పటాకులను హెూల్‌సేల్ ధరలకే విక్రయిస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు.మంగళగిరి నియోజకవర్గాన్ని అభివృద్ధిపథంలో ముందుకు తీసుకెళ్తున్న మంత్రి లోకేష్ కు మద్దతు పలికేందుకు ఆయన భవిష్యత్ లో మరిన్ని మంచి కార్యక్రమాలు చేపట్టాలని ఆర్ఆర్ఆర్ ఫైర్ వర్క్స్ ఆకాంక్షిస్తోంది. మంత్రి నారా లోకేష్ గత ఎన్నికల్లో ఆయన సాధించిన 91413 మెజార్టీ చరిత్రలో నిలిచిపోతోంది. దీనిని మరింత ముందుకు తీసుకెళ్లేందుకు ఆర్ఆర్ఆర్ ఫైర్ వర్క్స్ ముందుకెళ్తోంది. ఇందులో భాగంగానే మంత్రి లోకేష్ సాధించిన మేజార్టీకి 91413 ఎమ్మార్పీ ధరకు దీపావళి సామాను కొనుగోలు చేస్తే అంతే ధరకు ఉచితంగా మీరు కోరుకున్న క్రాకర్స్ లభించునుప్రతి సంవత్సరం దీపావళి పండుగకు ముందు నాణ్యమైన పటాకులను అందిస్తూ వినియోగదారుల విశ్వాసాన్ని పొందిన తమ సంస్థ ఈసారి మరింత విస్తృత శ్రేణిలో పటాకులను సిద్ధం చేసిందని పేర్కొన్నారు. కుటుంబ సభ్యులు, చిన్నారులు సురక్షితంగా పటాకులు కాల్చే విధంగా మార్గదర్శకాలను పాటించాలని, చౌక, నాసిరకం ఉత్పత్తులను కొనుగోలు చేయకూడదని సూచించారు.దీపావళి సందర్భంగా వినియోగదారులకు మరిన్ని ఆకర్షణీయమైన డిస్కౌంట్ ఆఫర్లు అందుబాటులో




ఉన్నాయని నిర్వాహకులు తెలిపారు. పండుగ రోజుల్లో పొదుపుతో పాటు నాణ్యత కలిగిన పటాకులు కొనుగోలు చేయదలచిన వినియోగదారులు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని కోరారు.

# సుప్రీంకోర్ట్ చీఫ్ జస్టిస్ బిఆర్ గావాయి పై జరిగిన దాడిని ఖండిస్తూ కారంపూడిలో ఎం ఆర్ పి ఎస్ ర్యాలీ

- అంబేద్కర్ విగ్రహం వద్ద నుండి తహసీల్దార్ కార్యాలయం వరకు నల్ల జెండాలతో ర్యాలీ
- నిందితులను వెంటనే అరెస్ట్ చేయాలని డిమాండ్
- తహసీల్దార్ కు మెమోరాండం సమర్పించిన ఎం ఆర్ పి ఎస్ నాయకులు

**కారంపూడి అక్టోబర్ 17(లక్ష్యం న్యూస్)**

సుప్రీంకోర్ట్ చీఫ్ జస్టిస్ బిఆర్ గావాయి పై జరిగిన దాడిని ఖండిస్తూ ఎం ఆర్ పి ఎస్ వ్యవస్థాపకులు పద్మశ్రీ మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు కారంపూడి మండల ఎం ఆర్ పి ఎస్ అనుబంధ సంఘాల ఆధ్వర్యంలో శుక్రవారం ర్యాలీ నిర్వహించారు. స్థానిక మాచర్ల రోడ్డులోని అంబేద్కర్ విగ్రహం వద్ద నుండి ర్యాలీ తహసీల్దార్ కార్యాలయం వరకు ఎం ఆర్ పి ఎస్ నాయకులు నల్ల జెండాలతో నిరసన తెలియజేస్తూ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా మండల ఎం ఆర్ పి ఎస్ అధ్యక్షులు తాళ్లూరి. జీవరత్నమాదిగ మాట్లాడుతూ భారతదేశ సుప్రీంకోర్ట్ ప్రధాన న్యాయమూర్తి బిఆర్ గావాయి పై దాడి చేసిన వారిని వెంటనే అరెస్ట్ చేయాలని అయన డిమాండ్ చేశారు. ఈ సంఘటన వెనక ఎవరెవరు ఉన్నారో వారిని గుర్తించి తగిన శిక్షపడేలా కేంద్ర ప్రభుత్వం చొరవచూపాలని అయన అన్నారు. భారతదేశ సర్వోన్నత ప్రధాన న్యాయమూర్తి పైనే దాడులు జరుగుతుంటే ఇక సామాన్యప్రజల పరిస్థితి ఏంటి అని ఈ ఘటన పై కేంద్ర




ప్రభుత్వం వెంటనే స్పందించి సంఘటనకు కారకులైన వారిని వెంటనే శిక్షించాలని ఎం ఆర్ పి ఎస్ తరపున కేంద్ర ప్రభుత్వన్ని కోరుతున్నట్లు జీవరత్న అన్నారు. న్యాయదేవత గర్భగుడిలో ఇలాంటి దాడి జరగడం బాధాకరమైన విషయమని ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా చూడాలని అయన కోరారు. ఈ కార్యక్రమంలో కారంపూడి మండల ఎంఎస్పి అధ్యక్షులు కడియం. మరియదాసు మాదిగ, అధికార ప్రతినిధి కోట. దాసు, ప్రధాన కార్యదర్శి తాళ్లపోగు. చంటి, ఎం ఆర్ పి ఎస్, ఎంఎస్పి కార్యకర్తలు పాల్గొన్నారు.

# పేదల పెన్నిధి, అపర భగీరధుడు డాక్టర్ ఎస్. జాన్ డేవిడ్ జయంతి

### - చిలకలూరిపేటకు మంచినీటి కొరతను తీర్చిన దాత సేవలను గుర్తు చేసుకుంటున్న ప్రజలు

**చిలకలూరిపేట అక్టోబర్ 17 లక్ష్యం న్యూస్**

అపర భగీరధుడుగా, పేదల పెన్నిధిగా పేరుగాంచిన డాక్టర్ ఎస్. జాన్ డేవిడ్ జయంతి (అక్టోబరు 17). ఈ సందర్భంగా ఆయన చేసిన విశేష సేవలను, మానవతా కార్యక్రమాలను ప్రజలు గుర్తు చేసుకుంటున్నారు. ముఖ్యంగా చిలకలూరిపేట ప్రాంతానికి మంచినీటి కొరతను తీర్చడంలో ఆయన చూపిన చొరవ అసామాన్యం.

**ప్రారంభ జీవితం – సేవకు స్ఫూర్తి:**

డాక్టర్ ఎస్. జాన్ డేవిడ్ 1926, అక్టోబర్ 17న విశాఖపట్నం జిల్లా, నర్సీపట్నం మండలం, బలిఘట్టం గ్రామంలో సూరాల గాబ్రియేల్, కృపమ్మ దంపతులకు జన్మించారు. చిన్నతనంలో గ్రామంలో సరైన వైద్య సదుపాయాలు లేకపోవడం వల్ల ఆయన తన తండ్రిని కోల్పోయారు. ఈ విషాదం ఆయన హృదయంలో పేదలకు సహాయం చేయాలనే తపనను, సేవా కార్యక్రమాలకు అంకురార్పణ చేసింది.

**సంస్థల స్థాపన – సేవా విస్తరణ:**

లక్షలాది మందికి సహాయం చేయాలనే లక్ష్యంతో డాక్టర్ జాన్



డేవిడ్ ఏ ఎం జి ఇండియా ఇంటర్నేషనల్ సంస్థను స్థాపించారు. పేద, బడుగు, బలహీన వర్గాల వారికి ఉచిత విద్య, వైద్యం వంటి సౌకర్యాలను కల్పించి, అనేక మందికి ఉపాధి అవకాశాలు కల్పించిన మహాదాత ఆయన. ఏఎంజి ఇండియా ఇంటర్నేషనల్‌తో పాటు, ఫార్ కార్నర్స్ ఇండియా, వేద వంటి సంస్థలకు కూడా ఆయన వ్యవస్థాపకులుగా వ్యవహరించారు..

**అపర భగీరధునిగా... తండ్రిగా..**

డాక్టర్ జాన్ డేవిడ్ కేవలం సేవ చేయడమే కాకుండా, ఎక్కడ ఏ విపత్తు సంభవించినా 'నేనున్నానంటూ' ముందుండి బాధితులకు తనవంతు సాయం అందించిన మహెూన్నత వ్యక్తి. ఆయన చేసిన సేవలు ఎంత గొప్పవంటే, ఎంతో మంది అనాథలు తమ తండ్రి పేరు స్థానంలో డాక్టర్ ఎస్. జాన్ డేవిడ్ పేరును పెట్టుకున్నారంటే ఆయన వారికి తండ్రిలాగా సకల సౌకర్యాలు కల్పించి, దగ్గరుండి వివాహాలు కూడా చేయించిన గొప్ప వ్యక్తిత్వం ఆయనది. ఏ ఎం జి ద్వారా ఒరిస్సా, ఆంధ్రప్రదేశ్, తెలంగాణ వంటి పలు రాష్ట్రాల్లోని లక్షలాది మంది ప్రజలు విద్య, వైద్యం, తదితర సౌకర్యాల రూపంలో సేవలు పొందారు. డాక్టర్ ఎస్. జాన్ డేవిడ్ లేక పోయినా, ఆయన బాటలో డాక్టర్ అరుణ్ కుమార్ మహంతి జాన్ డేవిడ్ నడుస్తూ, కొన్ని లక్షల మందికి సేవ చేస్తూ, విద్యా వైద్య తదితర సౌకర్యాలను కల్పిస్తూ ఆ మహనీయుని ఆశయాలను ముందుకు తీసుకు పోతున్నారు.నేడు డాక్టర్ ఎస్. జాన్ డేవిడ్ జయంతి సందర్భంగా ఆయన సేవలను స్మరించుకుంటూ ప్రజలు నివాళులర్పిస్తున్నారు.

# బ్యాంక్ ఉద్యోగుల మోసాలకు రైతులపై కక్ష సాధింపులకు పాల్పడమేంటి..ప్రత్తిపాటి

- శ్మశానాన్ని ఆక్రమించిన వైసీపీనేతపై తక్షణమే చర్యలు తీసుకోండి : ప్రత్తిపాటి
- ప్రజాసమస్యల పరిష్కార వేదికలో ప్రజల నుంచి అర్జీలు స్వీకరించిన మాజీమంత్రి ప్రత్తిపాటి
-త్వరలోనే భూ సమస్యల పరిష్కారం కోసం నియోజకవర్గస్థాయి రెవెన్యూ సమీక్ష సమావేశం నిర్వహిస్తాను : ప్రత్తిపాటి.








**చిలకలూరిపేట అక్టోబర్ 17లక్ష్యం న్యూస్**

తాము రుణం కోసం తాకట్టు పెట్టిన బంగారం స్థానంలో నకిలీ బంగారం ఉంచి, నమ్మకంతో తమను మోసగించారని, న్యాయస్థానం చెప్పినా వినకుండా, ఎన్నోఏళ్లుగా తమకు న్యాయం చేయకుండా కోర్టులు, కేసులంటూ బ్యాంక్ మేనేజ్ మెంట్ తమను అష్టకష్టాలు పెడుతోందని యడ్లపాడు మండలంలోని పలు గ్రామాల రైతులు తమ ఆవేదనను మాజీమంత్రి, శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు దృష్టికి తీసు కొచ్చారు. శుక్రవారం ఆయన స్థానిక క్యాంపు కార్యాలయంలో ప్రజాసమస్యల పరిష్కార వేదిక (గ్రీవెన్స్) నిర్వహించి కూటమి నాయకులతో కలిసి ప్రజల నుంచి అర్జీలు స్వీకరించారు. ఈ సందర్భంగా యడ్లపాడు మండల కేంద్రంలోని ప్రధాన బ్యాంక్ లో గోల్డ్ అప్రైజర్, మరికొందరు సిబ్బంది కలిసి చేసిన మోసానికి బ్యాంకు మేనేజ్ మెంట్ తమను వేధిస్తోందని, రుణాలు ఇవ్వకుండా.. తాకట్టులో ఉన్న బంగారం తిరిగివ్వకుండా ముప్పుతిప్పలు పెడుతోందని సదరు మండలంలోని పలు గ్రామాల రైతులు ప్రత్తిపాటికి తెలిపారు. రైతుల ఆవేదనపై స్పందించిన ఎమ్మెల్యే బ్యాంకు అధికారులతో మాట్లాడి సమస్య పరిష్కరిస్తానని చెప్పారు. ఎప్పుడో జరిగిన మోసం ఇప్పటికీ తేలకపోవడమేంటని.. సమస్య పరిష్కరించకుండా ఎన్నాళ్లు అమాయక రైతుల్ని ఇబ్బంది పెడతారని ప్రత్తిపాటి ప్రశ్నించారు. రోజుల వ్యవధిలో సమస్య పరిష్కరించాలని లేకుంటే రైతుల ఆగ్రహానికి మీరే మూల్యం చెల్లించాల్సి వస్తుందని, సమస్య త్వరగా పరిష్కరించకుంటే రైతులు బ్యాంకు వద్ద ధర్నా చేస్తామంటున్నారని ప్రత్తిపాటి అధికారులకు తేల్చిచెప్పారు. ఎవరూ అధైర్యపడవద్దని, సమస్య పరిష్కరించేలా చొరవ తీసుకుంటానని ప్రత్తిపాటి రైతులకు భరోసా ఇచ్చారు.

శ్మశానాన్ని ఆక్రమించిన వైసీపీ మాజీ కౌన్సిలర్ పై చట్టపరమైన చర్యలు తీసుకోండి.పట్టణంలోని 12, 13 వార్డుల పరిధిలోఆర్.సీ.ఎమ్ చర్చి ఎదురుగా ఉన్న హిందూ, క్రైస్తవ శ్మశానాన్ని ఆక్రమించి, నిర్మాణాలు చేపట్టిన వైసీపీ మాజీ కౌన్సిలర్ షేక్ కాలేషావలి వ్యవహారంపై టీడీపీ నేతలు, స్థానికులు ప్రత్తిపాటికి ఫిర్యాదు చేశారు. వైసీపీ ప్రభుత్వంలో అప్పటి మాజీమంత్రికి ప్రధాన అనుచరుడిగా ఉన్న సెంట్రింగ్ మేస్త్రి అయిన కాలేషావలి శ్మశానాన్ని ఆక్రమించి షెడ్లు వేసి, వాటిని ఇతరులకు లీజుకు ఇచ్చాడని, కొంత స్థలాన్ని ఇతరులకు అమ్మినట్టు అగ్రిమెంట్లు సృష్టించాడని స్థానికులు ఎమ్మెల్యేతో చెప్పారు. సమస్యపై స్పందించిన ప్రత్తిపాటి... తక్షణమే కాలేషావలిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని, పోలీసుల సహకారంతో శ్మశానం మొత్తం రీ సర్వే చేయించి, ఆక్రమణలు తొలగించి.. వెంటనే ఫెన్సింగ్ ఏర్పాటు చేయాలని మున్సిపల్ ఛైర్మన్ షేక్ రఫాని ని ఆదేశించారు. వైసీపీని ప్రజలు ఛీకొట్టినా.. వారు చేసిన అక్రమాలు మాత్రం ఇంకా ప్రజల్ని పీడిస్తూనే ఉన్నాయని ప్రత్తిపాటి ఆగ్రహం వ్యక్తం చేశారు. శ్మశాన ఆక్రమణ వెనక ఎవరున్నా వదిలిపెట్టనని, స్థానికులకు మొత్తం శ్మశానాన్ని త్వరలోనే అప్పగిస్తామని ప్రత్తిపాటి హామీ ఇచ్చారు.58 ఏళ్లుగా నివాసముంటున్న స్థలాల్ని వైసీపీ ప్రభుత్వం శ్మశానంగా నిర్ధారించింది.లింగారావుపాలెంలో 58 ఏళ్లుగా కొన్ని కుటుంబాలు ఒకచోట నివాసముంటున్నాయని, గతంలో టీడీపీ ప్రభుత్వంలో గ్రామస్తుల సహకారంతో ఆ స్థలాన్ని ఇళ్లపట్టాలుగా మార్చి, వారికే కేటాయించారని, గతంలో కలెక్టర్ ఆ భూమిని పరిశీలించి 11 సబ్ డివిజన్లుగా చేసి, 11 ఎల్.పీ నంబర్లు మంజూరు చేయించారని, అదేభూమిని రీ సర్వే పేరుతో వైసీపీ ప్రభుత్వం శ్మశానంగా నిర్ధారించిందని ఆ ఊరివారు ప్రత్తిపాటికి తెలియచేశారు. ఇళ్లపట్టాలకు ఇచ్చిన భూమికి బదులుగా వేరే సర్వే నంబర్లో అంతే సమానమైన భూమిని కేటాయించినా.. సర్వే నంబర్లు వేరైనా వాస్తవాలు గుర్తించకుండా తప్పులు చేశారని చెప్పారు. రైతులిచ్చిన దరఖాస్తును పరిశీలించిన ప్రత్తిపాటి.. భూమి మొత్తాన్ని రీ సర్వే చేసి, నివాసముంటున్నవారికి న్యాయం చేయాలని, సదరు భూమికి బదులు భూమి తీసుకున్నవారి స్థలం ఎక్కడుందో, ఏ సర్వే నంబర్లో ఉందో నిర్ధారించి, ఎవరిది వారికి విడగొట్టి సమస్య పరిష్కరించేలా చూడాలని స్థానిక తహసీల్దార్ని ఆదేశించారు. వీలైనంత త్వరగా సమస్య పరిష్కరించి సమస్య పరిష్కార పురోగతి, తనకు తెలియచేయాలన్నారు. వైసీపీ ప్రభుత్వ బుర్ర తక్కువ నిర్ణయాల్లో జగనన్న శాశ్వత భూహక్కు- రీసర్వే ఒకటని, దీనివల్ల రైతులు ఇప్పటికీ ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ పడిగాపులు పడుతున్నారని ప్రత్తిపాటి తెలిపారు.

**తప్పిపోయిన పిల్లాడి ఆచూకీ కనిపెట్టలేకపోతే ఎలా?**

3 నెలల క్రితం తమఅబ్బాయి షేక్ ఆషిక్ (15 సంవత్సరాలు) తప్పిపోయాడని, అప్పుడే పోలీసులకు ఫిర్యాదు చేసినా, ఇప్పటికీ ఆచూకీ కనుక్కోలేదని 19వ వార్డుకి చెందిన మైనారిటీ దంపతులు ప్రత్తిపాటికి ఫిర్యాదుచేశారు. వారి విజ్ఞప్తిపై స్పందించిన ప్రత్తిపాటి.. తల్లిదండ్రుల ఆవేదన పట్టించుకోకుంటే ఎలాగని పోలీసుల్ని ప్రశ్నించారు. తక్షణమే ప్రత్యేక బృందాల సాయంతో బాలుడి ఆచూకీ కనిపెట్టే ప్రయత్నం చేయాలని, అప్పటికీ దొరక్కపోతే రాష్ట్రవ్యాప్తంగా అన్ని పోలీస్ స్టేషన్లకు సమాచారమివ్వాలని, అవసరమైతే డీజీపీ కార్యాలయాన్ని సంప్రదించి, సాంకేతిక పరిజ్ఞానం సాయంతో పిల్లాడి ఆచూకీ కనిపెట్టాలని పోలీసుల్ని ఆదేశించారు. ప్రజా సమస్యల పరిష్కార వేదిక (గ్రీవెన్స్)లో ఎక్కువగా భూ సమస్యలే వస్తున్నాయని, వీటి పరిష్కారం నిమిత్తం త్వరలోనే నియోజకవర్గస్థాయి రెవెన్యూ సమీక్ష సమావేశం నిర్వహిస్తానని ఈ సందర్భంగా ప్రత్తిపాటి చెప్పారు. కార్యక్రమంలో టీడీపీ సమన్వయకర్త నెల్లూరి సదాశివరావు, మార్కెట్ యార్డ్ చైర్మన్ షేక్ టీడీపీ కరీముల్లా, మున్సిపల్ చైర్మన్ షేక్ రఫాని, తెలుగు రైతు రాష్ట్ర కార్యదర్శి గుర్రం నాగ పూర్ణచంద్రరావు, పట్టణ అధ్యక్షులు పఠాన్ సమాధ్ ఖాన్, మండల అధ్యక్షులు జవ్వాజి మదన్ మోహన్, బండారుపల్లి సత్యనారాయణ, కామినేని సాయిబాబు, పట్టణ ప్రధాన కార్యదర్శి మాద్దుమల రవి, మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ పిల్లి కోటేశ్వరరావు, మున్సిపల్ ఫ్లోర్ లీడర్ గంగా శ్రీనివాసరావు, టీడీపీ నాయకులు వీర రెడ్డి, మున్సిపల్ కౌన్సిలర్లు, టీడీపీ ముఖ్య నాయకులు, పాల్గొన్నారు.

# క్లీన్ అండ్ గ్రీన్ విలేజ్ ల పై ముగిసిన శిక్షణా కార్యక్రమం.

**సత్తెనపల్లి,అక్టోబర్ 17(లక్ష్యం న్యూస్):**

సత్తెనపల్లి మండల ప్రజా పరిషత్ సమావేశ మందిరంలో 4 రోజుల పాటు స్థానిక సుస్థిర అభివృద్ధి లక్ష్యాల లోని థీమ్ 5 అయిన పరిశుభ్రత పచ్చదనం పై సర్పంచ్ లు, ఉప సర్పంచ్ లు, పంచాయతీ కార్యదర్శులు, హరిత రాయబారులు, డ్వాక్రా వీ ఓ ఏ లు, స్వయం సహాయక సంఘాల సభ్యులకు ఒక్కో రోజు పాటు శిక్షణా కార్యక్రమం ను నిర్వహించడం జరిగిందని ఎంపిడిఓ బండి శ్రీనివాస్ రెడ్డి చెప్పారు. మొత్తం 234 మంది ఈ శిక్షణా కార్యక్రమం లో పాల్గొన్నట్లు పేర్కొన్నారు.గ్రామాల్లో పారిశుధ్య కార్యక్రమాల నిర్వహణ, పరిశుభ్రత తో కూడిన పచ్చదనం పెంపు, ప్లాస్టిక్ వ్యర్థాల నిర్వహణ సజావుగా జరిగే విధానాలు, చెత్త నుండి సంపద తయారీ కేంద్రం లో జరిగే అన్ని కార్యక్రమాలు, ఘన వ్యర్థాల నిర్వహణ, స్వచ్ఛ రథం, హరిత రాయబారుల హక్కులు, అవకాశాలు, గృహ స్థాయి లో తడి, పొడి చెత్త లను వేరు చేసే ప్రక్రియ, బిన్ బ్యాగ్ విధానం, సంపద తయారీ కేంద్రం లో వర్మీ కంపోస్టు తయారీ విధానం, పొడి చెత్త ను బేళ్ళు గా కట్టి అమ్మే విధానం, సీజనల్ వ్యాధుల పట్ల అవగాహన, నివారణ చర్యలు, తాగునీటి సక్రమ నిర్వహణ పద్ధతులు, వివిధ అంశాల మీద సంపూర్ణ అవగాహన కల్పించినట్లు ఎంపిడిఓ పేర్కొన్నారు.శిక్షణా కార్యక్రమం కు మాస్టర్ ఆఫ్ ట్రైనర్లు గా డిప్యూటీ ఎంపిడిఓ షేక్ అజీజుర్ రెహమాన్, పంచాయతీ కార్యదర్శులు కుంభ వెంకటేశ్వర్లు, కాల్వపల్లి అంజి రెడ్డి, చిలువూరి కృష్ణ ప్రసాద్, చెల్లంచెర్ల శ్రీనివాస్ రావు లు వ్యవహరించారు.జూనియర్ అసిస్టెంట్ విజయ సుందర్ దాస్, డిజిటల్ అసిస్టెంట్ లు శివ శంకర్, రాకేష్, లక్ష్మణ్, సంపత్, కాశయ్యా, సాల్మాన్, ఎంపీపీ సిబ్బంది శిక్షణా కార్యక్రమం లో పాల్గొన్నారు.




శిక్షణా కార్యక్రమంలో మాట్లాడుతున్న ఎంపిడివో బండి శ్రీనివాస రెడ్డి

# విలేఖరులపై పెట్టిన కేసులు ఉపసంహరించుకోవాలి...

**సత్తెనపల్లి,అక్టోబర్ 17 (లక్ష్యం న్యూస్):**

సాక్షి పత్రిక సంపాదకులు ఆర్ ధనుంజయ రెడ్డి పై నమోదు చేసిన కేసులను వెంటనే ఉపసంహరించుకోవాలని,అలాగే రాష్ట్రవ్యాప్తంగా సాక్షి విలేకరులపై కేసులను ఉపసంహరించుకోవాలని కోరుతూ రాష్ట్ర వ్యాప్తంగా చేస్తున్న నిరసనలో భాగంగా శుక్రవారం సత్తెనపల్లి పట్టణంలో ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా జర్నలిస్టుల ఆధ్వర్యంలో సత్తెనపల్లి ఆర్డీవో రమణ కాంత్ రెడ్డి కి వినతి పత్రం అందజేశారు. కార్యక్రమంలో పలువురు ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా జర్నలిస్టులు పాల్గొన్నారు.




ఆర్డీఓ కు వినతిపత్రం అందజేస్తున్న ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా జర్నలిస్టులు.

# దేవాలయ ధ్వజ స్తంభా ప్రతిష్టా మహోత్సవంలో పాల్గొన్న మర్రి రాజశేఖర్

**చిలకలూరిపేట అక్టోబర్ 17 లక్ష్యం న్యూస్**

పట్టణములోని పండరీపురంలో రెండు శతాబ్దాల క్రితం (సుమారు 200 సంవత్సరాల క్రితం) నిర్మితమైన తొలి ఆలయం అత్యంత మహిమగల ఆలయంగా పేరొందిన గంగా పార్వతీ సమేత సుందరేశ్వర దత్తాత్రేయ ఆంజనేయ స్వామి వార్ల దేవాలయం. ఈ ఆలయానికి ధ్వజస్తంభం మార్పు చేయవలసిన అవసరం ఏర్పడింది.ఆ ఆలయానికి అవసరమైన ధ్వజ స్తంభాన్ని చిలకలూరిపేట మున్సిపల్ మాజీ కౌన్సిలర్ గ్రంధి ఆంజనేయులు దాతగా ఎంతో వ్యయంతో పటిష్టమైన ధ్వజస్తంభం ఆలయానికి అందించారు. ఆలయానికి నూతన ధ్వజస్తంభ పున ప్రతిష్ట మరియు కలశ ప్రతిష్ట వేద పండితుల మంత్రోచ్చారణలతో, భక్తుల కోలాహలం మద్య ధ్వజ స్తంభ ప్రతిష్ట అత్యంత వైభవంగా జరిగింది. ఈ మహోత్సవంలో ముఖ్య అతిథులుగా పాల్గొనవలసినదిగా శాసనమండలి సభ్యులు మర్రి రాజశేఖర్ -లలితమ్మ ను ఆలయ ధర్మకర్త తెలికేపల్లి అయోధ్య రామయ్య, భక్త బృందం ప్రత్యేక ఆహ్వానం మేరకు ఈ వేడుకలో పాల్గొని స్వామివార్లకు ప్రత్యేక పూజలు జరిపి తీర్థప్రసాదాలు స్వీకరించిన మర్రి రాజశేఖర్ లలితమ్మ , సోమేపల్లి వెంకటసుబ్బయ్య , సోమేపల్లి వాసు ఈ ప్రతిష్టా మహోత్సవములో వారి వెంట గేరా లింకన్ , కొండెబోయిన ఆంజనేయులు , బి వెంకట్రామిరెడ్డి , ఇమ్మడి జానకిపతి , పమిడి శ్రీనివాస్ , కట్టా జవహర్ , నార్నె హనుమంతరావు , నిడమానూరు హనుమంతరావు , గొట్టిపాటి సాంబశివరావు ,



షేక్ బాబా ఫక్రుద్దీన్ తదితరులున్నారు.

# కార్యవర్గ సమావేశం



**తెనాలి,అక్టోబర్ 17(లక్ష్యం)**

తెనాలి మండల పరిధిలోని నంది వెలుగులోని శ్రీ కనకదుర్గ అమ్మవారి ఆలయ ప్రాంగణం నందు శుక్రవారం సాయంకాలం ఆంధ్ర రాష్ట్ర ఆది శైవ అర్చక సంఘ గుంటూరు జిల్లా శాఖ కార్యవర్గము, కార్యవర్గ సభ్యులు జిల్లా పరిధిలోని రాష్ట్ర నాయకుల సమావేశం జిల్లా అధ్యక్షులు కె శ్రీనివాస్ శర్మ అధ్యక్షతన జరిగింది.ఈ సందర్భంగా శ్రీనివాస్ శర్మ మాట్లాడుతూ సంఘ అభివృద్ధికి సంఘటితానికి ప్రతి ఒక్కరు తమవంతు కృషి చేయాలని అన్నారు.అలాగే కార్తీక మాస సమారాధనను నందివెలుగులోని శ్రీ కనకదుర్గ అమ్మవారి ఆలయం నందు నిర్వహించుటకు సమావేశం ఏకగ్రీవంగా తీర్మానించింది.సదరు సమారాధనకు గతంలో వలె అందరూ తమ వంతు పాత్ర సభ్యులు అందించవలసిందిగా శ్రీనివాస శర్మ సభ్యులు కోరారు.ఈ సమావేశంలో జిల్లా ప్రధాన కార్యదర్శి పోగుల మురళీకృష్ణ శర్మ,జిల్లా కోశాధికారి కె. పార్వతీశ్వరయ్య శర్మ,జిల్లా ఉపాధ్యక్షులు హేమంత్ శర్మ,రాష్ట్ర కార్యదర్శి కె.నాగ కోటేశ్వర శర్మ, ఆలయ అర్చకులు మురికి పూడి మోహన్ రావు,మురికిపూడి బాల విశ్వనాథ్ శర్మ,కొలకలూరి శివశర్మ తదితరులు పాల్గొన్నారు.

# నందిగామ రూరల్ వైద్యుల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ధన్వంతరి జయంతిసభ

**ఎన్టీఆర్ జిల్లా నందిగామ లక్ష్యం న్యూస్**

నందిగామ రూరల్ వైద్యుల సంక్షేమ సంఘం. మరియు తొర్లికొండ సీతారామయ్య ఆధ్వర్యంలో ధన్వంతరి జయంతి కార్యక్రమం క్లాత్ మర్చంట్ అసోసియేషన్ హాల్ నందు జరిగింది ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా వచ్చిన ప్రభుత్వ విప్ శాసన సభ్యురాలు తంగిరాల సౌమ్య. భారతీయ జనతా పార్టీ మాజీ కన్వీనర్ తొర్లికొండ సీతారామయ్య.మున్సిపల్ చైర్మన్. మండవకృష్ణ కుమారి. రాష్ట్ర తెలుగు తోరణం పాత్రికేయులు అన్నవరపు బ్రహ్మయ్య.



సభాధ్యక్షులు రూరల్ గ్రామీణ వైద్యుల సంఘం రాష్ట్ర కార్యదర్శి %ణ౦% నాగేశ్వరరావు,ఏచూరి రాము, మునుగంటి కామేశ్వరరావు, అన్నవరపు గణపతి రావు, వినుకొల్లు నవీన్ బాబు, నిమ్మనపూడి రాణా ప్రతాప్, పాల్గొని తొలి వైద్యులు.ధన్వంతరి స్వామికి పూలమాలలు వేసి జ్యోతి ప్రజ్జాలన చేసి ఆయన యొక్క విశిష్టతను తెలియపరచి అనంతరం నందిగామ లో 20. మంది ఆర్.ఎం.పి వైద్యులకు. సన్మాన కార్యక్రమం నిర్వహించారు ఈ కార్యక్రమంలో నందు నాయి బ్రాహ్మణ సంఘం సభ్యులు కుటమి నాయకులు తదితరులు పాల్గొన్నారు

# శ్రీ శక్తి గణపతి ఆలయము నందు శక్తి గణపతి విగ్రహ ప్రతిష్ట మహోత్సవం..



**విజయవాడ,అక్టోబర్ 17(లక్ష్యం)**

విజయవాడ మహా నగరంలోని శ్రీ న్యూ రాజరాజేశ్వరి పేటలో శ్రీ శక్తి గణపతి ఆలయము నందు శక్తి గణపతి విగ్రహ ప్రతిష్ట మహోత్సవం ఘనంగా జరిగింది. తాడికొండ మండలం తాడికొండ శివాలయం వీధి నందు గల తాడికొండ భవాని పీఠ వ్యవస్థాపకులు కొల్లిపర నాగ కోటేశ్వర శర్మ ఆచార్యత్వంతో ప్రతిష్ట మహోత్సవం జరిగింది. ఈ సందర్భంగా విగ్నేశ్వర పూజ, పుణ్యాహవచన,రక్షాబంధనము, పంచగవ్యము,వేదిక అర్చన, అదివాసాలు,విశేష హోమాలు, యంత్రస్థాపన,బింబస్థాపన అనంతరం మహాకుంభాభిషేకము, మహా పూర్ణాహుతి,ఆచార్య సత్కారం,చివరిగా అన్న ప్రసాద వితరణ కార్యక్రమం జరిగింది.ఈ కార్యక్రమంలో తాడికొండ భవాని పీఠ పోషకులు సాయిబాబా ధర్మపత్ని ఆదిలక్ష్మి,రాంబాబు, భవాని పీఠ పోషకులు గుంటూరుకు చెందిన ప్రముఖ వ్యాపారవేత్త బండ్ల సురేష్,విజయవాడకు చెందిన ప్రముఖ వ్యాపారవేత్త శ్రీనివాసరావు,బందరుకు చెందిన శ్యామ్,భవాని పీఠ సభ్యులు శివన్నారాయణ తదితరులు పాల్గొన్నారు.భవాని పీఠ వ్యవస్థాపకులు కార్యక్రమానికి ఆచార్యం వహించిన గురూజీ నీ ఘనంగా సత్కరించారు.



# దళితుల ఆత్మగౌరవ ర్యాలీ






**పెదకాకాని, అక్టోబర్ 17. లక్ష్యం న్యూస్**

పెదకాకాని సెంటర్లో శుక్రవారం ఉదయం ఎమ్మార్పీఎస్ అధినేత మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షులు రుద్ర పోగు సురేష్ మాదిగ ఆధ్వర్యంలో పెదకాకాని సెంటర్లోని గల బాబుజగత్ జీవన్ రావు విగ్రహం నుంచి తాసిల్దార్ కార్యాలయం వరకు సీజే గవాయి పై జరిగిన దాడికి నిరసనగా దళితుల ఆత్మగౌరవ ర్యాలీని నిర్వహించి. తాసిల్దార్ కి వినతి పత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎం ఎస్ పి మండల ఇన్చార్జి దేగల బాబు మాదిగ, మండల కో ఇన్చార్జి గురవయ్య, మట్లల రవీంద్రబాబు, ఎం ఎస్ పి గ్రామ అధ్యక్షుడు పరగంటి కిరణ్ మాదిగ, ఉపాధ్యక్షుడు గూడూరు యెహోవా, కూచిపూడి నూతన్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# మాచర్ల 'సెంటెన్స్ ఇంగ్లీష్ మీడియం'లో ఆకుపచ్చ ప్రకృతికి స్వాగతం: 'గ్రీన్ కలర్ డే' ఉత్సవం



**మాచర్ల : (లక్ష్యం న్యూస్)**

మాచర్ల పట్టణంలోని సెంటెన్స్ ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో శుక్రవారం ఆకుపచ్చ దినోత్సవం" (గ్రీన్ కలర్ డే) వేడుకలను కన్నుల పండుగ గా నిర్వహించారు. పర్యావరణ పరిరక్షణ, ఆరోగ్యం మరియు అభివృద్ధికి ప్రతీక అయిన ఆకుపచ్చ రంగు ప్రాముఖ్యతను విద్యార్థులకు ప్రిన్సిపల్ సిస్టర్ సుజాత వివరించారు. పాఠశాల ఆవరణ మొత్తం పచ్చటి వాతావరణాన్ని తలపించింది. విద్యార్థులు, ఉపాధ్యాయులు అందరూ ఆకుపచ్చ రంగు దుస్తులు ధరించి ఈ వేడుకల్లో ఉత్సాహంగా పాల్గొన్నారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాఠశాల ప్రిన్సిపాల్ శ్రీమతి సుజాత హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, "ఆకుపచ్చ రంగు మనకు ప్రకృతిని గుర్తు చేస్తుంది. మన చుట్టూ ఉన్న పచ్చదనాన్నికాపాడుకోవాల్సిన బాధ్యత మనందరిపై ఉంది. చిన్నప్పటి నుంచే మొక్కలు పెంచడం, పర్యావరణాన్ని ప్రేమించడం నేర్చుకుంటే, భవిష్యత్తు తరాలకు ఆరోగ్యకరమైన ప్రపంచాన్ని అందించగలం," అని పేర్కొన్నారు.చిన్నారులు వివిధ పచ్చని పండ్లు, కూరగాయలు మరియు ఆకుపచ్చ వస్తువులను ప్రదర్శించి, వాటి గురించి వివరించారు. గోడపత్రికల ప్రదర్శన, పర్యావరణ గీతాలు, నృత్యాలు వంటి సాంస్కృతిక కార్యక్రమాలు అందరినీ ఆకట్టుకున్నాయి. విద్యార్థులు గ్రూప్ యాక్టివిటీస్లో భాగంగా మొక్కలు నాటడం, ఆకులతో కళాఖండాలు తయారు చేయడం వంటి వాటిలో పాల్గొని ఆనందించారు.పాఠశాల ఉపాధ్యాయులు సైతం విద్యార్థులకు పర్యావరణ పరిరక్షణ గురించి సులభంగా

# రూరల్ పరిధిలో దీపావళి బాణాసంచా దుకాణాలను తనిఖీ చేసిన ఆర్డీఓ



**చిలకలూరిపేట అక్టోబర్ 17 లక్ష్యం న్యూస్**

రానున్న దీపావళి పండుగ సందర్భంగా, పేట రూరల్ పరిధిలోని బాణాసంచా దుకాణాలలో భద్రతా ప్రమాణాలు మరియు లైసెన్స్‌లను నరసరావుపేట రెవెన్యూ డివిజనల్ అధికారి (ఆర్డీఓ) మధులత తనిఖీ చేశారు. స్థానిక బొప్పుడిలో ఉన్న క్రాకర్ షాపులను సందర్శించారు.ఈ సందర్భంగా ఆర్డీఓ మాట్లాడుతూ, బాణాసంచా దుకాణాలకు సంబంధించి లైసెన్సులు, నిల్వ పరిమాణం, అగ్నిమాపక భద్రతా చర్యలు (ఫైర్ సేఫ్టీ మెజర్స్) ఎలా ఉన్నాయో పరిశీలించినట్లు తెలిపారు. బొప్పుడిలోని సీ మార్ట్ ను మొదటగా తనిఖీ చేసినట్లు చెప్పారు.తహసీల్దార్, ఫైర్ డిపార్ట్‌మెంట్, పోలీస్ డిపార్ట్‌మెంట్ అధికారులతో కలిసి తాము దుకాణాలను సందర్శించినట్లు తెలిపారు. తనిఖీ చేసిన సీ మార్ట్ దుకాణాలు ఏర్పాటు చేసుకున్న విధానం సంతృప్తికరంగా ఉందని ఆర్డీఓ పేర్కొన్నారు.చిలకలూరిపేటలో మొత్తం 24 దుకాణాలు ఉన్నాయని, వాటిలో 17 రిటైల్ షాపులు మరియు 7 హోల్ సేల్ షాపులు ఉన్నాయని తెలిపారు. జిల్లా కలెక్టర్ మరియు ఎస్పీ ఆదేశాల మేరకు అన్ని దుకాణాలను తనిఖీ చేస్తున్నామని స్పష్టం చేశారు. ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా తగు జాగ్రత్తలు తీసుకుంటున్నారా లేదా అని పరిశీలిస్తున్నామన్నారు.స్థానికులకు ఏవైనా ఇబ్బందులు ఉంటే తమ దృష్టికి తీసుకురావాలని, వాటిని పరిష్కరించడానికి కృషి చేస్తామని ఆర్డీఓ హామీ ఇచ్చారు. ఈ దీపావళి పండుగను అందరూ చాలా జాగ్రత్తతో జరుపుకోవాలని కోరుకుంటున్నానని, ఈ దీపావళి అందరి జీవితాల్లో వెలుగులు నింపాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నానని ఆమె తెలిపారు.

## నిబంధనలు పాటించని దుకాణంపై ఆర్డీఓ ఆగ్రహం

చిలకలూరిపేట రూరల్ పరిధిలో ఏర్పాటు చేసిన బాణాసంచా విక్రయ దుకాణాలను నరసరావుపేట రెవెన్యూ డివిజనల్ అధికారి (ఆర్డీఓ) మధులత క్షుణ్ణంగా తనిఖీ చేశారు. భద్రతా ప్రమాణాలను పరిశీలించేందుకు చేపట్టిన ఈ తనిఖీల్లో కొన్ని దుకాణాలలో నిబంధనలు సరిగా లేకపోవడంపై ఆయన తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు.ముఖ్యంగా, ఎస్‌వీ ఫైర్ వర్క్స్ అనే బాణాసంచా విక్రయ దుకాణాన్ని తనిఖీ చేసిన ఆర్డీఓ, అక్కడ భద్రతా లోపాలను గుర్తించారు. షాపులో పరిమితికి మించి ఎక్కువ మంది జనం ఉండడంపై మండిపడ్డారు. "ప్రమాదం జరిగితే పరిస్థితి ఇబ్బందికరంగా మారుతుంది. ఇంతమంది జనం ఒకేసారి షాపులో ఉండటం ప్రమాదకరం" అని ఆర్డీఓ హెచ్చరించారు.వెంటనే స్పందించిన కిందిస్థాయి అధికారులను ఆదేశిస్తూ, బాణాసంచా విక్రేతలు బయట నిలబడి, లోపలికి ఎవరినీ అనుమతించకుండా, గంటలోపు షాపులోని జనం అందరినీ ఖాళీ చేయించాలని ఆదేశించారు.ఈ తనిఖీ కార్యక్రమంలో ఆర్డీఓ వెంటమండల రెవెన్యూ అధికారి, అగ్నిమాపక, పోలీసు శాఖల అధికారులు పాల్గొన్నారు. భద్రతా ప్రమాణాలను ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా పాటించాలని, అక్రమాలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని ఆర్డీఓ స్పష్టం చేశారు.

# నూతన వధూవరులను అక్షింతలు వేసి ఆశీర్వదించిన ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ విప్,ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య .



వీరులపాడు మండలం : జయంతి గ్రామం లో కోటేరు సంజీవరెడ్డి కుమారుడు వివాహ వేడుకకు కూటమి నేతలతో కలిసి హాజరైన ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ విప్,ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య . ఈ మేరకు వారి కుటుంబ సభ్యులతో కలిసి నూతన వధూవరులను అక్షింతలు వేసి ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలియజేశారు.

# వివాదంలో చిక్కుకున్న కందిమళ్ల వారి గృహం



**చిలకలూరిపేట: అక్టోబర్-17 లక్ష్యం న్యూస్**

మండలంలోని మురికిపూడి గ్రామంలో గల కందిమళ్ల తిరుపతి రాయుడు ఇల్లు దాయాధిల మధ్య గొడవల కారణంగా ఆ ఇంటి పై కోర్టులో కేసు ఉన్నది. కోర్టులో కేసు ఉండగానే దౌర్జన్యంగా కందిమళ్ళ భాస్కర్ బాబు వారి సతీమణి గేటు తాళాలు పగలగొట్టి ఇంటిలో చొరబడి అక్కడే తిష్ట వేసినారు కోర్టు తీర్పు రాకమునిపే ఈ దౌర్జన్యానికి పాల్పడడానికి ఎంతవరకు న్యాయమని బాధితుడు కందిమళ్ళ తిరుపతి రాయుడు వాపోతున్నారు నా చిన్ననాటి నుండి నా తండ్రి నా తాత ఇచ్చినటువంటి ఇంటిలో నేను నివసించున్నాను ఈ విషయం మురికిపూడి గ్రామంలో ప్రతి ఒక్కరికి తెలిసినదే కేవలం దురుద్దేశంతో కావాలని దౌర్జన్యంగా అక్రమంగా నాపై కక్ష సాధింపు చర్యకు నన్ను ఇబ్బంది పెట్టుటకు ఇలాంటి దుశ్చర్యలకు పాల్పడుతున్నారని మీడియాతో మాట్లాడుతూ ఆవేదన చెందారు. గ్రామంలో తెలుగుదేశం కార్యకర్తలు అభిమానులు వారి కుటుంబం ఎప్పటినుండో పార్టీకి సేవలు చేస్తున్నటువంటి వారిపైనే ఇలాంటి చర్యలు జరుగుతుంటే ప్రభుత్వం అధికారంలో ఉండి కూడా ఎందుకు న్యాయం జరగడం లేదు అని గ్రామస్తులు ఆలోచనలో పడ్డారు రాజకీయ ఆర్థిక బలం ఉన్న వ్యక్తికే వారి కుటుంబంలో ఎన్నో ఏళ్లుగా పార్టీకి పనిచేసే వారి ఇంటిలోనే కందిమళ్ళ బుచ్చయ్య మాజీ ఎమ్మెల్యే, కందిమళ్ళ జయమ్మ, మాజీ ఎమ్మెల్యే,ఇద్దరు ఎమ్మెల్యేలు గా పనిచేసినటువంటి కుటుంబాన్ని ఈ విధంగా ఇబ్బందులు గురి చేస్తుంటే ఇక సామాన్యులు పరిస్థితి ఏమిటని గ్రామస్తులు ఆవేదన వ్యక్తంచేశారు?

# శాసనసభ్యులు ప్రత్తిపాటిని మర్యాదపూర్వకంగా కలిసిన నూతన తహసిల్దారుగా ఏవిబి కుటుంబరావు



**చిలకలూరిపేట అక్టోబర్ 17 లక్ష్యం న్యూస్**

నాదెండ్ల మండల నూతన తహసీల్దార్ గా ఏపూరి వెంకటబాబు కుటుంబరావు బాధ్యతలు చేపట్టారు. అనంతరం మాజీ మంత్రి,శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావును మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందచేశారు, ఈ సందర్భంగా నూతనంగా బాధ్యతలు చేపట్టిన కుటుంబరావుని పుల్లారావు అభినందించారు.

# మాచర్లలో పల్నాడు బాలోత్సవం - 3 బ్రోచర్ ఆవిష్కరణ

**మాచర్ల: (లక్ష్యం న్యూస్)**

పల్నాడు బాలోత్సవం – 3వ పిల్లల పండుగ, జిల్లా స్థాయి అంతర పాఠశాలల సాంస్కృతిక పోటీలు నవంబర్ 29, 30 తేదీల్లో నరసరావుపేటలోని ఎస్.ఎస్.ఎన్. కాలేజి వేదికగా జరగనున్నాయని బాలోత్సవ కమిటీ ప్రధాన కార్యదర్శి కట్ట కోటేశ్వరరావు తెలిపారు.ఈ సందర్భంగా మాచర్ల నియోజకవర్గ స్థాయిలో బ్రోచర్ ఆవిష్కరణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ముఖ్య అతిథులుగా హాజరైన న్యూటన్స్ ఇంజనీరింగ్ కాలేజ్ చైర్మన్ అండ్ డైరెక్టర్ జున్నా శ్రీనివాసరెడ్డి దంపతులు బ్రోచర్ ను ఆవిష్కరించారు.

**65 అంశాలలో పోటీలు:**

సబ్ జూనియర్స్, జూనియర్స్, సీనియర్స్ అనే మూడు విభాగాలలో ఈ పోటీలు నిర్వహించబడతాయి. శాస్త్రీయ నృత్యం, పాటలు, వ్యాస రచన, కథ రచన, కథ విశ్లేషణ, కోలాటం, హ్యాండ్రిటింగ్, సైన్స్ ప్రయోగాలు, స్పెల్ బీ, ఏకపాత్రాభినయం, మైమ్, మ్యూజిక్, మిమిక్రీ, ప్రాజెక్టులు, డిబేట్, క్విజ్, లఘునాటికలు, అంతర్జాలంలో అన్వేషణ, రంగవల్లులు, బుర్రకథ, కథ చెప్పడం, తెలుగు పద్యాలు, రైమ్స్, మెమొరీ టెస్టు, బెస్ట్ ఫ్రమ్ వేస్ట్, వక్తృత్వం, విచిత్ర వేషధారణ, మ్యాథ్స్ క్విజ్, మట్టితో బొమ్మలు, జానపద



నృత్యం వంటి మొత్తం 65 అంశాలలో పోటీలు నిర్వహించబడుతాయని కట్ట కోటేశ్వరరావు పేర్కొన్నారు. రిజిస్ట్రేషన్ తప్పనిసరి – రుసుము లేదు:ప్రభుత్వ, ప్రైవేట్ స్కూల్ విద్యార్థులు ఈ పోటీలలో పాల్గొనవచ్చని, నవంబర్ 15 లోగా రిజిస్ట్రేషన్ చేసుకోవడం తప్పనిసరని తెలిపారు. రిజిస్ట్రేషన్ కు ఎలాంటి రుసుము లేదని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో మాచర్ల నియోజకవర్గ బాలోత్సవ కమిటీ ఇంచార్జి శ్రీమతి ఆయేషా సుల్తానా, బాలోత్సవ కమిటీ ఆర్గనైజేషన్ హెడ్ నెల్లూరి బ్రహ్మయ్య, ఎస్.ఎఫ్.ఐ. జిల్లా సెక్రటరీ కోట సాయి కుమార్ తదితరులు పాల్గొన్నారు

# మలబార్ లో డైమండ్ అండ్ గోల్డ్ ఎగ్జిబిషన్ కం సేల్ ప్రారంభం

**గుంటూరు అక్టోబర్ 17 లక్ష్యం ప్రతినిధి**

లక్ష్మీపురం మలబార్ గోల్డ్ జ్యువెలర్స్ షోరూమ్ లో శుక్రవారం వెండి,బంగారు ఆభరణాల ప్రదర్శన మరియు అమ్మకం ప్రారంభమైంది.ఈనెల 22 వరకు ఈ ఎగ్జిబిషన్ సాగనుంది. ఎగ్జిబిషన్ను శుక్రవారం డాక్టర్ హిమజ, అతిథి పెద్ది రమణ రావు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎక్స్పో ఆర్గనైజర్ గోపి మాట్లాడారు. వివిధ డైమండ్స్ పై, బంగారు ఆభరణాల తరుగుపై 13 శాతం రాయితీ ఇస్తున్నట్లు వెల్లడించారు. తొలుత ఎగ్జిబిషన్లో హిమజ, రమణ రావు, వివిధ డిజైన్లలో ఉన్న ఆభరణాలను తిలకించారు. గోల్డ్ అండ్ సిల్వర్ ఆభరణాలను తిలకించి మలబార్ గుంటూరు బ్రాంచ్ హెడ్ నజీర్, ఆర్గనైజర్ గోపిని అభినందించారు. పలువురు ప్రముఖులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా అతిథు లు డాక్టర్ హిమజ, రమణారావు. గోపి మాట్లాడారు. మలబార్ ఆభరణాల షోరూమ్ ప్రపంచంలోనే ఆరవ స్థానంలో అగ్ర గాని వెండి బంగారు ఆభరణ సంస్థగా గుర్తింపు పొందిందన్నారు. మలబార్లో ఏర్పాటుచేసిన డైమండ్ అండ్ గోల్డ్ ప్రదర్శనను యావత్ రాజధాని వాసులంతా, ముఖ్యంగా నగరవాసులంతా సద్వినియోగం చేసుకోవాలని కోరారు. అలాగే మహిళ మణులు అంతా మలబార్ షోరూమ్ సందర్శించి, వెండి బంగారు ఆభరణాల డిజైన్లను పరిశీలించి, కనుగొళ్ళు చేయాలన్నారు. మగువలు మెచ్చే విధంగా ఆభరణాలు ఉన్నాయని డాక్టర్ హిమజ,పెద్ది రమణారావు వెల్లడించారు. ఈ సందర్భంగా గోపి మాట్లాడుతూ ఈనెల



22 వరకు ఈ ప్రదర్శన అమ్మకం కొనసాగుతుందని ఆభరణ ప్రియులంతా సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

# వైన్ షాప్ వద్ద జరిగిన ఘటనపై ఎస్సీ ఎస్టీ కేసు నమోదు




**యడ్లపాడు అక్టోబర్ 17 లక్ష్యం న్యూస్**

పోలీస్ స్టేషన్ పరిధిలో గతవారం రాత్రి వేళలో వైన్స్ షాప్ వద్ద చోటుచేసుకున్న సంఘటనపై ఎస్సీ, ఎస్టీ (పి %శీ% ఏ) చట్టం కింద కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించామని ఎస్ఐ టి శివరామకృష్ణ తెలిపారు.తదుపరి దర్యాప్తు ప్రక్రియలోభాగంగా నరసరావుపేట సబ్–డివిజన్ డి.ఎస్.పీ హనుమంతరావుస్వయంగా సంఘటనా స్థలాన్ని సందర్శించి సాక్షుల వాంగ్మూలం సేకరించారని ఎస్ ఐ టి శివరామకృష్ణ తెలిపారు.

# ఆర్టీసీ సేవలు మెరుగు పరచండి జిల్లా కలెక్టర్ కృతిక శుక్లా






**నరసరావు పేట అక్టోబరు 17 (లక్ష్యం న్యూస్)::**

జిల్లాలో ఆర్టీసీ సేవలు మెరుగు పరచాలని జిల్లా కలెక్టర్ కృతిక శుక్లా అధికారులను ఆదేశించారు. బస్టాండ్లలో తాగు నీరు, టాయిలెట్లు వసతులు అందుబాటులో ఉండేలా ఏర్పాటు చేయాలన్నారు. శుక్రవారం సాయంత్రం స్థానిక కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో ఆర్టీసీ పై సమీక్ష సమావేశం నిర్వహించారు. స్త్రీ శక్తి పథకం కింద మహిళలకు ఉచితంగా ప్రయాణించే అవకాశం ఉన్న పల్లెవెలుగు, ఎక్స్ ప్రెస్ బస్సులపై మహిళలకు ఉచితం అని స్పష్టంగా కనిపించేలా బోర్డులు ఏర్పాటు చేయాలన్నారు. డ్రైవర్లు, కండక్టర్లు ప్రయాణీకులతో సౌమ్యంగా ప్రవర్తించేలా కౌన్సెలింగ్ నిర్వహించాలన్నారు. సమయపాలనతో బస్సులు నడపాలన్నారు. జిల్లాలోని పలు జెడ్పీ పాఠశాలలు, జూనియర్ కళాశాలకు మారిన టైమింగ్స్ ప్రకారం బస్సులు నడపాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్టీసీ రీజనల్ మేనేజర్ అజిత కుమారి, డీఈవో చంద్రకళ తదితరులు పాల్గొన్నారు.



# దేవస్థానంలో ధ్వజస్తంభ పున: ప్రతిష్ట కార్యక్రమంలో పాల్గొన్న మాజీ మంత్రి ప్రత్తిపాటి

**చిలకలూరిపేట అక్టోబర్ 17 లక్ష్యం న్యూస్**

పట్టణంలోని పండరిపురం 5వ లైన్ నందు వేంచేసియున్న దత్తాత్రేయ స్వామి వారి దేవస్థానం నందు ధ్వజస్తంభ పునః ప్రతిష్ట మరియు గోపుర కలశ ప్రతిష్ట మహోత్సవమునకు ఆలయ కమిటీ వారి ఆహ్వానం మేరకు ముఖ్య అతిథిగా మాజీ మంత్రి, శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు హాజరై, కమిటీ వారు ఏర్పాటుచేసిన ప్రత్యేకపూజల్లో పాల్గొని, అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించరు. ఆయన వెంట పార్టీలోని వివిధ హొదాలో ఉన్న నాయకులు పాల్గొన్నారు.

# రేవంత్ సర్కార్ ను ముంచుతున్న ఇగోలు

**హైదరాబాద్, అక్టోబరు 17, (లక్ష్యం న్యూస్)**

అందరూ సీనియర్ లీడర్లే. గతంలో మంత్రులుగా పని చేసిన వాళ్లు కొందరు.. కొత్తగా అమాత్య పదవిలో కొనసాగుతున్న వాళ్లు ఇంకొందరు. కానీ సీనియర్ల మధ్య ఇగో పంచాయితీ. జూనియర్లు అంటే చిన్న చూపు అన్నట్లుగా ఉందట.. తెలంగాణ క్యాబినెట్ మినిస్టర్ల లొల్లి. ఒక మంత్రి అయిపోగానే మరో మంత్రి రచ్చకెక్కి ఇష్యూ చేస్తుండటంతో..ప్రభుత్వం, పార్టీకి డ్యామేజ్ జరుగుతుందని సీఎం రేవంత్ సీరియస్ అవుతున్నారట. ఇలా అయితే కుదరదు. ఇక నుంచి యాక్షనే అంటున్నారట. మంత్రులను గాడిన పెట్టేందుకు సీఎం రేవంత్ ఏం చేయబోతున్నారు? అమాత్యులపై చర్యలు అంటే ఎలా ఉండబోతున్నాయి?తెలంగాణలో మంత్రుల మధ్య కొట్లాటలు.. ప్రభుత్వానికి, కాంగ్రెస్ పార్టీకి పరువు సమస్యగా మారాయి. రెండేళ్లైనా నిండక ముందే..మంత్రులు గొడవలకు దిగడం.. సర్కార్ ఇమేజ్‌కు డ్యామేజ్ చేస్తుందని టాక్. అమాత్యుల గిల్లి కజ్జాలపై సీరియస్‌గా ఉన్న సీఎం రేవంత్..మంత్రులను గాడిన పెట్టడంపై దృష్టి పెట్టారట. మొన్న పొన్నం, అడ్లూరి..నిన్న కొండా సురేఖ, పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి..ఇప్పుడు వివేక్ ఎంట్రీతో..అడ్లూరితో వివాదంపై రచ్చ.ఇలా రోజుకో ఇద్దరు మంత్రుల వివాదం న్యూస్ హెడ్‌లైన్‌గా మారి ప్రభుత్వానికి హెడెక్‌గా మారిందట. పైగా డైరెక్టుగా అధిష్టానం పెద్దలకే ఒకరిపై మరొకరు కంప్లైంట్ చేసుకుంటుండటం కూడా ప్రభుత్వాన్ని బజారున పడేస్తుందన్న భావనలో ఉన్నారట సీఎం రేవంత్. ఈ క్రమంలోనే కాంట్రవర్సీకి కేరాఫ్‌గా ఉంటున్న మంత్రుల తీరుపై ఆగ్రహంగా ఉన్న ముఖ్యమంత్రి..తీరు మార్చుకోవాలని సూచించారట.మంత్రుల మధ్య అభిప్రాయ బేధాలు ఉంటే..ఇంటర్నల్‌గా డిస్కస్ చేసుకోవాలి కానీ.. మీడియాకెక్కి రచ్చ చేస్తుంటే ప్రభుత్వం పరువు పోతుందని..ఓ సీనియర్ మంత్రి వాపోయినట్లు టాక్. ప్రతిపక్షాల ముందు చులకన కావొస్తుందని సీఎం రేవంత్ రెడ్డి కూడా ఆగ్రహంగా ఉన్నారట. మంత్రులకు అనుమానాలు, అపోహలు ఉంటే..నేరుగా తనతో మాట్లాడొచ్చని..అలా కాకుండా..ఒకరిని ఒకరు టార్గెట్ చేసుకోవడం ఏంటని..క్లాస్ తీసుకున్నట్లు గుసగుసలు వినిపిస్తున్నాయి.సేమ్ టైమ్ వివాదాస్పద మంత్రులపై యాక్షన్ తప్పదని చెప్పకనే చెప్పారట ముఖ్యమంత్రి. నిత్యం ప్రభుత్వాన్ని ఇరకాటంలో పడేస్తూ..ఏదో ఒక వివాదంతో మీడియాకు ఎక్కుతున్న మంత్రులపై వేటు తప్పదని అంటున్నారట. అందులో భాగంగానే వివాదాస్పద మంత్రుల శాఖలపై సీఎంవో నిఘా పెట్టిందట. ఈ క్రమంలోనే కొండా సురేఖ శాఖలోని ఓఎస్డీని తప్పించారని అంటున్నారు. కాంట్రవర్సీల్లో నిలుస్తున్న మంత్రులను కూడా తప్పించేందుకు కూడా వెనకాడబోమంటున్నారట.స్థానిక సంస్థల ఎన్నికల తర్వాత క్యాబినెట్‌లో ఖాళీగా ఉన్న మిగిలిన మూడు పోస్టులు భర్తీ చేసేప్పుడు..ఇప్పుడున్న క్యాబినెట్ మంత్రుల్లో కూడా మార్పులు చేర్పులు ఉంటాయట. అవసరమైతే కొందరు మంత్రులను తప్పించడమో .. లేకపోతే శాఖలను మార్చడమో చేయాలని భావిస్తున్నారట. ఇదే విషయాన్ని మంత్రులకు సుతిమెత్తంగా సీఎం రేవంత్ వివరించారన్న టాక్ సెక్రటేరియట్ వర్గాల్లో వినిపిస్తోంది.ఏదేమైనా మంత్రుల ఆధిపత్య పోరు తలనొప్పిగా మారుతుండటంతో పాటు..జనరల్ ఎలక్షన్ రేసు మొదలవుతున్న టైమ్‌లో ఇలాంటి విషయాల్లో ఏ మాత్రం జాప్యం చేయొద్దని సీఎం రేవంత్ ఫిక్స్ అయ్యారట. మరి ముఖ్యమంత్రి అల్టిమేటంతో అమాత్యుల తీరు మారేనా? లేకపోతే ఇలాగే గ్రూప్‌వార్‌ను కంటిన్యూ చేస్తారా అనేది చూడాలి.

# ఇక రాఘవరెడ్డే...

**ఒంగోలు, అక్టోబరు 17 (లక్ష్యం న్యూస్)**

ఒంగోలు పార్లమెంటు నియోజకవర్గం పరిధిలో మాగుంట కుటుంబానికి మంచి పట్టుంది. మాగుంట కుటుంబం నుంచి వరసగా పార్లమెంటు సభ్యులుగా ఎన్నికవుతూ వస్తున్నారు. 2019 ఎన్నికల్లో మాగుంట శ్రీనివాసులు రెడ్డి టీడీపీ నుంచి పోటీ చేసి ఓటమి పాలయినప్పటికీ 2024 ఎన్నికల్లో తిరిగి పోటీ చేసి గెలుపొందారు. అయితే మాగుంట శ్రీనివాసులు రెడ్డి చేసిన ప్రకటనతో ఆయన వారసుడిని ఒంగోలు ప్రజలు ఎంతమాత్రం ఆదరిస్తారన్నది ఇప్పుడు ప్రశ్న. వచ్చే ఎన్నికల్లో ఒంగోలు పార్లమెంటు నియజకవర్గం నుంచి తన కుమారుడు మాగుంట రాఘవరెడ్డి పోటీ చేస్తారని ప్రకటించారు. తాను రాజకీయంగా విశ్రాంతి తీసుకోవాలని నిర్ణయించుకున్నానని, అందుకే రాఘవరెడ్డిని ఎన్నికల బరిలో నిలపాలని నిర్ణయించుకున్నట్లు మాగుంట శ్రీనివాసులు రెడ్డి తెలిపారు. ఒంగోలు పార్లమెంటు నియోజకవర్గం చరిత్ర చూస్తే టీడీపీ గెలిచింది మూడు సార్లు మాత్రమే. మొత్తం ఒంగోలు పార్లమెంటు నియోజకవర్గానికి పద్దెనిమిదిసార్లు ఎన్నికలు జరిగితే ఇక్కడ తెలుగుదేశం పార్టీ గెలిచింది మూడు సార్లు మాత్రమే. 1984లో టీడీపీ పార్టీ స్థాపించిన కొత్తలో బెజవాడ పాపిరెడ్డి ఇక్కడి నుంచి గెలుపొందారు. తర్వాత 1999 ఎన్నికల్లో టీడీపీ నుంచి కరణం బలరాం కృష్ణమూర్తి గెలిచారు. మూడో సారి 2024 ఎన్నికల్లో మాగుంట శ్రీనివాసులు రెడ్డి గెలుపొందారు. అంటే టీడీపీ కంటే ఇక్కడ కాంగ్రెస్, వైసీపీలే ఎక్కువ సార్లు విజయం సాధించాయి. దీనికి కారణం కూడా లేకపోలేదు. ఒంగోలు పార్లమెంటు నియోజకవర్గంలో రెడ్డి సామాజికవర్గం ఓట్లు ఎక్కువగా ఉండటంతో టీడీపీకి అవకాశం తక్కువ సార్లు దక్కింది. .. ఇక మాగుంట సుబ్బరామిరెడ్డి 1991లో కాంగ్రెస్ నుంచి పోటీ చేసి ఒంగోలు పార్లమెంటు నియోజకవర్గం నుంచి గెలుపొందారు. ఆయన హత్య జరిగిన తర్వాత మాగుంట సతీమణి పార్వతమ్మ 1996లో ఎంపీగా ఎన్నికయ్యారు. ఇక 1998, 2004, 2009లో వరసగా మాగుంట శ్రీనివాసులురెడ్డి కాంగ్రెస్ పార్టీ ఎంపీగా ఒంగోలు పార్లమెంటు నియోజకవర్గం నుంచి గెలిచారు. 2014లో టీడీపీ నుంచి పోటీ చేసి ఓటమి పాలయ్యారు. తిరిగి 2024 లో టీడీపీ నుంచి పోటీ చేసి గెలిచారు. అయితే వచ్చే ఎన్నికలలో మాగుంట రాఘవరెడ్డి పోటీ చేస్తారని ప్రకటించడంతో ఇప్పుడు వైసీపీ నుంచి తిరిగి వైవీ సుబ్బారెడ్డి పోటీ చేసే అవకాశాలు కనిపిస్తున్నాయి. మరి వైవీని తట్టుకుని యువకుడు మాగుంట రాఘవరెడ్డి ఏమాత్రం నెగ్గుకొస్తారన్నది చూడాలి.

### పుట్టిన రోజు రిటైర్మెంట్

ఒంగోలు ఎంపీ మాగుంట శ్రీనివాసులరెడ్డి వచ్చే ఎన్నికల నుంచి ఇక తాను పోటీ చేయనని ప్రకటించారు. ఒంగోలులో జరిగిన పుట్టిన రోజు వేడుకల్లో ఆయనీ ప్రకటన చేశారు. వచ్చే ఎన్నికల నుంచి తన కుమారుడు రాఘవరెడ్డి పోటీ చేస్తారని ప్రకటించారు. ఈ ఎన్నికల్లోనే రాఘవరెడ్డి పోటీ చేయాల్సి ఉన్నా.. చంద్రబాబు ఆదేశాలతో తానే పోటీ చేశానని మాగుంట చెబుతున్నారు.మాగుంటకు ఇటీవల ఆరోగ్యం సరిగ్గా ఉండటం లేదు.గుండె ఆపరేషన్ కూడా చేయించుకున్నారు. అయితే ఆయన గత ఎన్నికల్లోనే పోటీ నుంచి వైదొలగాలనుకున్నారు. ఆయన కుమారుడ్ని లైన్ లోకి తీసుకు వచ్చారు. కానీ మాగుంట రాఘవరెడ్డి ఢిల్లీ లిక్కర్ స్కాంలో జైలుకు పోవడంతో సీన్ రివర్స్ అయింది. అప్రూవర్ గా మారి ఎలాగోలా బెయిల్ తెచ్చుకున్నారు కానీ.. ఎన్నికల సమయంలో ఆ వివాదం ఇంకా లైవ్ లోనే ఉంది. పైగా వైసీపీ నుంచి టీడీపీలోకి వచ్చారు. అందుకే మాగుంటతోనే పోటీ చేయించారు.మాగుంట సుబ్బరామిరెడ్డి ఒకప్పుడు ప్రకాశం, నెల్లూరు రాజకీయాల్లో కీలకంగా ఉండేవారు. నక్సలైట్లు ఆయనను హత్య చేయడంతో మాగుంట శ్రీనివాసులరెడ్డి రాజకీయాల్లోకి రావాల్సి వచ్చింది. వివాద రహితుడిగా పేరున్న ఆయన వైసీపీలో ఎంపీగా ఉన్న సమయంలో అనేక అవమానాలు ఎదుర్కొన్నారు.

# లోకేష్ మార్క్ ఎకోసిస్టమ్

**విశాఖపట్టణం, అక్టోబరు 17 (లక్ష్యం న్యూస్)**

ఆంధ్రప్రదేశ్‌కు దేశంలోనే అతి పెద్ద డేటా సెంటర్ రావడం సంచలనంగా మారింది. ఇష్టం లేని వాళ్లు అదో నిరర్థక పెట్టుబడి అంటున్నారు. భారీ రాయితీలు ఇచ్చారని అంటున్నారు. ఎవరి వాదన వారు చెబుతున్నారు. కానీ ఆ పెట్టుబడి ఎంత ముఖ్యమైనదో.. ఇండస్ట్రీ గుర్తించింది. అందుకే ఆంధ్రప్రదేశ్ భవిష్యత్ ను వారు చూస్తున్నారు. ఏపీలో వేగంగా సాగుతున్న మౌలిక సదుపాయాల నిర్మాణాలు, ఎకో సిస్టమ్ ఏర్పాటు వంటివి ముందు ముందు పెట్టుబడుల వెల్లువకు కారణం కాబోతున్నాయని ఇప్పటికే ఇండస్ట్రీ వర్గాల్లో స్పష్టత ఉంది.ఆంధ్రప్రదేశ్ ఇప్పుడు పారిశ్రామిక వర్గాలకు మొదటి చాయిస్ గా మారింది. ఏపీ ప్రభుత్వం ఇస్తున్న రాయితీలు, ప్రోత్సాహకాలు అందర్నీ ఆకర్షిస్తున్నాయి. నిజానికి ఏపీకి రావాల్సిన అవసరం ఏ పారిశ్రామిక సంస్థకూ లేదు. ఎందుకంటే ఏపీకి మూడు వైపులా హైదరాబాద్, చెన్నై, బెంగళూరు ఉన్నాయి. ఆ నగరాలు ఉన్న మూడురాష్ట్రాలు పారిశ్రామికంగా ఎంతో ముందు ఉన్నాయి. వాటి వైపు వెళ్లకుండా.. ఏపీకి పరిశ్రమల్ని తీసుకురాగలగడం చిన్న విషయం కాదు. కానీ పదహారు నెలల్లోనే అలాంటి సమస్యల్ని పరిష్కరించి ఏపీ పారిశ్రామిక వర్గాలను ఆకట్టుకుంటోంది.ఏపీతో చర్చలు జరిపేందుకు పెద్ద ఎత్తున పారిశ్రామికవర్గాలు ఆసక్తి చూపిస్తున్నాయి. గతంలో చర్చలు జరిపిన ఫాక్స్ కాన్ వంటి సంస్థలు ఇప్పుడు తమ పెట్టుబడుల ప్రణాళికల్ని వేగవంతం చేసేందుకు ముందుకు వస్తున్నాయి. గూగుల్ డేటా సెంటర్ కారణంగా అక్కడ తమ కార్యకలాపాలు ప్రారంభించేందుకు పెద్ద ఎత్తున ఇతర సంస్థలూ ముందుకు వస్తున్నాయి. కాగ్నిజెంట్ , యాక్సెంచర్ లాంటివే కాదు.. మధ్యస్థ ఐటీ కంపెనీలు కూడా పెద్ద ఎత్తున తమ కార్యాలయాలు ఏర్పాటు చేయనున్నాయి.విశాఖలో నవంబర్‌లో జరగనున్న పెట్టుబడుల సదస్సులో పాల్గొనే .. ప్రపంచప్రసిద్ధ పారిశ్రామిక వేత్తల సంఖ్య గూగుల్ పెట్టుబడి కారణంగా పెరిగే అవకాశం ఉంది. అత్యంత ప్రతిష్టాత్మకంగా సీఐఐ ఆధ్వర్యంలో ప్రభుత్వం నిర్వహిస్తున్న ఈ సదస్సు రాష్ట్ర పెట్టుబడుల చరిత్రను తిరిగరాసే అవకాశం ఉంది. అందు కోసం చాలా కాలం నుంచే ప్రభుత్వం కసరత్తు చేస్తోందిఐదు సంవత్సరాల్లో ఇరవై లక్షల ఉద్యోగాలు కల్పించడమే లక్ష్యంగా నారా లోకేష్ పెట్టుబడులను ఆకర్షించేందుకు ప్రయత్నిస్తోంది. ఎంవోయూలు చేసుకుని టైంపాస్ చేయాలని ఆయన అనుకోవడం లేదు. నేరుగా ఎగ్జిక్యూషన్ కే ప్రాధాన్యం ఇస్తున్నారు. పనులు ప్రారంభించేలా ఒప్పందాలు చేసుకుంటున్నారు. అందుకే.. పెట్టుబడులు గ్రౌండింగ్ కోసం ఎదురు చూడాల్సిన పనిలేకుండా జాగ్రత్తలు తీసుకుంటున్నారు. లోకేష్ మార్క్ ఎకోసిస్టమ్ ఏపీని పెట్టుబడుల స్వర్గధామంగా మార్చనుంది.

# అమెరికా మిలిటరీ టెక్నాలజీకే ఎసరు

**న్యూఢిల్లీ, అక్టోబరు 17, (లక్ష్యం న్యూస్)**

అమెరికా అధ్యక్షుడిగా డొనాల్డ్ ట్రంప్ బాధ్యతలు చేపట్టాక.. ఆయన తీసుకుంటున్న నిర్ణయాలతో ప్రపంచ దేశాలన్నీ అమెరికాకే వ్యతిరేకంగా మారుతున్నాయి. మరోవైపు అన్నీ తమకే కావాలన్న స్వార్థంతో ట్రంప్ ప్రపంచ దేశాలపై సుంకాల మోత మోగిస్తున్నారు. ప్రపంచంలో అరుదుగా లభించే ఎర్త్ మినరల్స్‌లో ఆధిపత్యం చెలాయిస్తున్న చైనాకు చెక్ పెట్టేందుకు వ్యూహాత్మకంగా పావులు కదువుపుతున్నారు. చైనాపై భారీగా సుంకాలు విధిస్తున్నారు. దీంతో చైనా కూడా ఎక్కడా తగ్గడం లేదు. అగ్రరాజ్యానికే సవాల్ విసురుతోంది. తాజాగా తీసుకున్న నిర్ణయంతో అమెరికా మిలిటరీ టెక్నాలజీకే ఎసరు వచ్చేలా ఉంది. చెనా తాజాగా రేర్ ఎర్త్ ఎగుమతులపై నియంత్రణలు కఠినం చేసింది. ఈ లోహాలే ఆధునిక మిలిటరీ, సెమీకండక్టర్, గ్రీన్ ఎనర్జీ టెక్నాలజీలకు ప్రాణాధారం. అమెరికా, యూరప్, జపాన్ వంటి దేశాలు ఇప్పటి వరకు ఇవి ఎక్కువగా చైనాపై ఆధారపడ్డాయి. ఇప్పుడు బీజింగ్ పట్టుబిగించడంతో ఆ ఆధార వ్యవస్థే కదిలిపోయింది.రేర్ ఎర్త్ మెటల్స్‌లో నియోడియమియం, ప్రాసియోడియమియం, డిస్ప్రోస్యియం వంటి లోహాలు ప్రధానమైనవి. వీటితో జెట్ ఇంజిన్లు, క్షిపణి నియంత్రణ వ్యవస్థలు, రాడార్ సెన్సర్లు, మొబైల్ ఫోన్లు నిర్మించబడతాయి. ప్రపంచంలోని సుమారు 70% సరఫరా చైనాకు చెందిన గనుల నుంచే వస్తుంది. ఒక గనిలో ఉత్పత్తిని తగ్గించినా ప్రపంచ మార్కెట్లో ధరలు క్షణాల్లో పెరుగుతాయి.టెక్నాలజీ ఆధిపత్యం కోసం ప్రతిదశలో చైనాకు సవాలు విసిరిన అమెరికా ఇప్పుడు రేర్ ఎర్త్ సరఫరాలో బంధింపబడిన స్థితిలో ఉంది. మిలిటరీ సాధనాలు, జాతీయ రక్షణ పరిశ్రమల ఉత్పత్తి ఆలస్యమవుతోంది. టెక్ కంపెనీలు ప్రత్యామ్నాయ మూలాలు కనుగొనడానికి ప్రయత్నిస్తున్నాయి. కాని తక్షణ పరిష్కారం లేదు. దీంతో వాషింగ్టన్ మళ్లీ భారత్ వంటి మిత్రదేశాల సహకారం కోసం చూస్తోంది.అమెరికా గతంలో వాణిజ్య టారిఫ్‌లతో భారత ఆర్థిక వ్యవస్థపై ఒత్తిడి తెచ్చింది. ఇప్పుడు ఆర్థిక పరిస్థితులు మారడంతో భారత్ సహకారం తప్పనిసరైంది. భారత్‌లోని ఆంధ్రప్రదేశ్, ఒడిశా, రాజస్థాన్‌లలో రేర్ ఎర్త్ ఖనిజ వనరులను అభివృద్ధి చేసే దిశగా ముందుకువెళ్తోంది. ఇది భారత్‌కు ద్విగుణ ప్రయోజనం. ఒకటి వ్యూహాత్మక చర్చల్లో ప్రాధాన్యం పెరగడం. రెండోది అంతర్జాతీయ పెట్టుబడులు ఆకర్షించగలగడం.చైనా "టెక్నాలజీ ఆయుధం"గా రేర్ ఎర్త్‌ను ఉపయోగించడం ప్రారంభించింది. దీంతో అమెరికా, యూరప్ తమ పరిశ్రమల్లో కొరతను ఎదుర్కొంటున్నాయి. గ్రీన్ ఎనర్జీ (ఇవి వాడే బ్యాటరీలు, టర్బైన్‌లు) ప్రాజెక్టులు మందగిస్తున్నాయి. టెక్ మార్కెట్లలో అనిశ్చితి పెరిగింది. ఈ పరిణామాలు చైనా "సైలెంట్ వెపన్" ప్రభావాన్ని మరోసారి నిరూపిస్తున్నాయి.రేర్ ఎర్త్ యుద్ధం కేవలం మినరల్ సప్లై పోరు కాదు.. ఇది భవిష్యత్తు టెక్నాలజీ ఆధిపత్యంపై పోరాటం. చైనా ఒకే నిర్ణయంతో ప్రపంచ సరఫరా గొలుసును కుదిపేసింది. భారత్ వంటి దేశాలు ఇప్పుడు వ్యూహాత్మకంగా కొత్త అవకాశాల సరిహద్దులో నిలిచాయి.

# అందుబాటులోకి డిజిటల్ రూపాయి యాప్

**ముంబై, అక్టోబరు 17, (లక్ష్యం న్యూస్)**

భారతీయ రిజర్వ్ బ్యాంక్ ముంబైలో నిర్వహించిన గ్లోబల్ ఫిన్‌టెక్ ఫెస్ట్ 2025లో ఆఫ్‌లైన్ డిజిటల్ రూపాయిని ప్రారంభించింది. ఆఫ్‌లైన్ డిజిటల్ రూపాయి ప్రత్యేకత ఏమిటంటే, మీరు ఇంటర్నెట్ లేదా మొబైల్ నెట్‌వర్క్ లేకుండా కూడా డిజిటల్ చెల్లింపులు చేయవచ్చు. మీరు దీన్ని నగదు రూపాయిల వలె ఖర్చు చేయవచ్చు. దీని కోసం మీరు ఏదైనాక్యూఆర్ కోడ్‌ను స్కాన్ చేయాలి లేదా బటన్ ప్రెస్ చేయాలి. అప్పుడు మీ చెల్లింపు విజయవంతంగా పూర్తవుతుంది. మీరు మీ డబ్బును డిజిటల్ పద్ధతిలో మీ వాలెట్‌లో ఉంచుకోవచ్చు. డిజిటల్ రూపాయి లేదా వ? భారతదేశ సెంట్రల్ బ్యాంక్ డిజిటల్ కరెన్సీ . మీరు దీనిని భారతీయ రూపాయి డిజిటల్ అవతార్ అని కూడా చెప్పవచ్చు. మీరు ఇంటర్నెట్ లేకుండా కూడా డిజిటల్ రూపాయిని ఉపయోగించవచ్చు. ఉదాహరణకు, ఇది మీ పర్సులో ఉంచిన నగదు లాంటిదే. తేడా ఏమిటంటే ఇది డిజిటల్ రూపంలో అందుబాటులో ఉంది. మీరు దీన్ని మీ డిజిటల్ వాలెట్‌లో ఉంచుకుని ఆఫ్‌లైన్‌లో ఉపయోగించవచ్చు. అలాగే, మీ ప్రతి లావాదేవీకి బ్యాంక్ ఖాతాకు యాక్సెస్ ఉండవలసిన అవసరం లేదు. ఈ యాప్‌ల లోమిమ్మల్ని మీరు నమోదు చేసుకున్న తర్వాత, మీరు ఏదైనా వ్యక్తి లేదా వ్యాపారానికి డబ్బు చెల్లించగలరు.ఈ ఫీచర్ గ్రామీణ, మారుమూల ప్రాంతాల్లో నివసిస్తున్న ప్రజలకు చాలా ఉపయోగకరంగా ఉంటుంది. ఇక్కడ ఇంటర్నెట్, మొబైల్ నెట్‌వర్క్ సమస్యలు ఉన్నాయి. వ? ప్రత్యేక లక్షణం ఆఫ్‌లైన్ చెల్లింపు. దీని కోసం టెలికాం కంపెనీల సహాయం, ఔఈఅ ఆధారిత చెల్లింపునకు ఉపయోగపడుతుంది. అంటే, మీరు ఆఫ్‌లైన్ చెల్లింపు చేయడానికి ఇంటర్నెట్ అవసరం లేదు. దీనివల్ల డబ్బు లావాదేవీలు సులభంగా జరుగుతాయి. డిజిటల్ రూపాయి దేశంలోని చాలా బ్యాంకుల్లో వాలెట్‌లుగా అందుబాటులో ఉంది. ఎస్బీఐ, ఐసిఐసిఐ బ్యాంక్, ఎఆఈఅ ఫస్ట్ బ్యాంక్, జఇూ బ్యాంక్, ఊఆఈఅ బ్యాంక్, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, బ్యాంక్ ఆఫ్ బరోడా, కోటక్ మహీంద్రా బ్యాంక్, కెనరా బ్యాంక్, యాక్సిస్ బ్యాంక్, ఇండస్‌ఇండ్ బ్యాంక్, పంజాబ్ నేషనల్ బ్యాంక్, ఫెడరల్ బ్యాంక్, ఇండియన్ బ్యాంక్‌లలో ఇది ప్రారంభమవుతోంది.

## నాకు చాలా సంతోషంగా ఉంది

# కేంద్ర హోం మంత్రి అమిత్ షా



**న్యూఢిల్లీ (లక్ష్యం న్యూస్)**

మావోయిస్టుల లొంగుబాటుపై హోం మంత్రి అమిత్ షా కీలక వ్యాఖ్యలు చేశారు. మావోయిస్టులకు బలమైన స్థావరాలు ఛత్తీస్గ గఢ్, అబూజ్మడ్, ఉత్తర బస్తర్లు వారినుంచి విముక్తి పొందినట్లు ప్రకటించడం చాలా సంతోషంగా ఉందన్నారు. దక్షిణ బస్తర్లోని మావోయిస్టుల జాడను భద్రతా బలగాలు త్వరలో పూర్తిగా నిర్మూలిస్తాయని చెప్పారు.మా విధానం ఒక్కటే..మావోయిస్టుల లొంగుబాటు ను స్వాగతీస్తున్నాం. సాయుధ పోరాటం కొనసాగించే వారిని మా బలగాలు ఎదుర్కొంటాయి. నక్సలైట్లు లొంగిపోయి జన జీవన స్రవంతిలో కలవాలని పిలుపునిస్తున్నానని అన్నారు. గత యేడది జనవరి నుంచి చత్తీస్ ఘఢ్ లో 2100 మంది మావోయిస్టులు లొంగిపోయారు. 1785 మంది అరెస్టు అయ్యారు. 477 మంది మృతి చెందారని అన్నారు.

## ప్రతి మద్యం బాటిల్‌పై

# ఉండే క్యూఆర్ కోడ్

**విజయవాడ, అక్టోబరు 17, (లక్ష్యం న్యూస్)**

ఆంధ్రప్రదేశ్‌లో నకిలీ మద్యం విక్రయాలను అరికట్టేందుకు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు 'ఏపీ ఎక్సైజ్ సురక్షా యాప్'ను ప్రవేశపెట్టారు. ఈ యాప్ ద్వారా ప్రతి మద్యం బాటిల్‌పై ఉండే క్యూఆర్ కోడ్‌ను స్కాన్ చేసి .. అది నిజమైనదా కాదా తెలుసుకోవచ్చు. మద్యం షాపుల్లో అమ్మే ముందు బాటిళ్లను స్కాన్ చేయడం తప్పనిసరి చేస్తూ కొత్త నిబంధనలు అమలు చేస్తున్నారు రాష్ట్రవ్యాప్తంగా మద్యం విక్రయాల్లో పారదర్శకత పెంచి, నకిలీ మద్యం మాఫియాను నిర్మూలిస్తాయని ప్రభుత్వం చెబుతోంది. ఆంధ్రప్రదేశ్ స్టేట్ బెవరేజెస్ కార్పొరేషన్ ఆధ్వర్యంలో అమలవుతున్న ఈ నిబంధనలు అక్టోబర్ 13 నుంచి రాష్ట్రవ్యాప్తంగా దశలవారీగా అమలు చేస్తున్నారు. కొత్త రూల్స్ ప్రకారం క్యూఆర్ కోడ్ స్కానింగ్ తప్పనిసరి చేశారు. ప్రతి మద్యం బాటిల్‌పై జియో-ట్యాగ్ చేసిన క్యూఆర్ కోడ్ ఉంటుంది. షాపుల్లో అమ్మే ముందు ఈ కోడ్‌ను స్కాన్ చేయాలి. ఇది బాటిల్ డిస్ట్రిబ్యూషన్, తయారీ, డెస్టినేషన్ వివరాలు చూపిస్తుంది. జియో-ట్యాగింగ్ వల్ల బాటిళ్లు నిర్దేశిత ప్రాంతాల్లో మాత్రమే విక్రయించాల్సి ఉంటుంది. బెల్టు దుకాణాలకు మద్యం వెళ్లదు. వినియోగదారులు 'ఏపీ ఎక్సైజ్ సురక్షా' యాప్‌ను డౌన్‌లోడ్ చేసి, బాటిల్‌పై క్యూఆర్ కోడ్ స్కాన్ చేయవచ్చు. ఇది బాటిల్ ఆథెంటిక్ కాదా, మాన్యుఫాక్చర్ డేట్, ఎక్స్‌పైరీ, బ్యాచ్ నంబర్ వంటి వివరాలు చూపిస్తుంది. యాప్ గూగుల్ ప్లే స్టోర్‌లో అందుబాటులో ఉంది. మద్యం షాపుల లైసెన్స్ హోల్డర్లు స్కానింగ్ ప్రక్రియను అనుసరించకపోతే, లైసెన్స్ రద్దు, జరిమానాలు విధిస్తారు. ఇది రాష్ట్రంలోని 3,500కు పైగా మద్యం షాపులకు వర్తిస్తుంది. డిజిటల్ పేమెంట్ సిస్టమ్‌ను కూడా ఇంటిగ్రేట్ చేశారు. షాపుల్లో జఖఎ/ఖీఖీ కోడ్ ద్వారా పేమెంట్స్ చేయవచ్చు, కానీ ఇది క్యూఆర్ కోడ్ స్కానింగ్‌తో సంబంధం లేదు. ఏపీలో ఇటీవల నకిలీ లిక్కర్ తయారు చేసే ముఠా పట్టుబడింది. అందుకే ఈ యాప్ సాయంతో నకిలీ లిక్కర్ అనేది లేకుండా చేయాలని నిర్ణయించారు. ఈ నిబంధనలు రాష్ట్రవ్యాప్తంగా అమలు చేయడానికి ఎక్సైజ్ డిపార్ట్‌మెంట్ స్పెషల్ టాస్క్ ఫోర్స్‌లు ఏర్పాటు చేసింది. షాపుల్లో స్కానర్లు, ట్రైనింగ్ ఇస్తున్నారు. వినియోగదారులు యాప్ డౌన్‌లోడ్ చేసి, ఫీడ్‌బ్యాక్ ఇవ్వవచ్చు. ఇది బ్లాక్ మార్కెట్, బెల్ట్ షాపులను అరికట్టి, ప్రజల ఆరోగ్యాన్ని కాపాడుతుందని అధికారులు తెలిపారు.

## అనంతలో రేమండ్ గ్లోబల్

# మాన్యుఫాక్చరింగ్ యూనిట్లు

**అనంతపురం, అక్టోబరు 17, (లక్ష్యం న్యూస్)**

ఏపీలో మరో ప్రఖ్యాత సంస్థ పెట్టుబడులతో వచ్చింది. రేమండ్ గ్రూప్ ఆంధ్రప్రదేశ్‌లోని అనంతపురం జిల్లాలో రెండు గ్లోబల్ మాన్యుఫాక్చరింగ్ యూనిట్లు స్థాపించనుంది. ఏరోస్పేస్ మరియు ఆటోమోటివ్ సెక్టార్లలో ఈ ప్రాజెక్టులు రూ.1,000 కోట్ల పెట్టుబడితో ఏర్పాటు కానున్నాయి. ఇవి 5,400 ఉద్యోగాలు సృష్టిస్తాయి, రూ.695 కోట్ల ప్రభుత్వ ప్రోత్సాహకాలు పొందనున్నాయి. రేమండ్ గ్రూప్ ఏరోస్పేస్, ఆటో కాంపోనెంట్లలో తన వ్యాపారాలను విస్తరిస్తోంది. స్టేట్ ఇన్వెస్ట్‌మెంట్ ప్రమోషన్ బోర్డ్ ఈ ప్రాజెక్టులకు ఇప్పటికే క్లియరెన్స్ ఇచ్చింది. మొత్తం రూ.943 కోట్ల పెట్టుబడికి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం రూ.695 కోట్లకు పైగా ప్రోత్సాహకాలు ఇస్తుంది . ఏరోస్పేస్ మాన్యుఫాక్చరింగ్ యూనిట్ గుడిపల్లిలో, ఆటోమోటివ్ యూనిట్ టెకులోడు గ్రామంలో ఏర్పాటు కానున్నాయి ఏఐ మైని ప్రెసిషన్ టెక్నాలజీ కింద రూ.430 కోట్ల పెట్టుబడితో స్థాపిస్తారు. ఈ ప్రాజెక్టు 4,096 మందికి నేరుగా ఉద్యోగాలు కల్పిస్తుంది. ఏఐ మైని గ్లోబల్ ఏరోస్పేస్ కింద 47 ఎకరాల్లో రూ.510 కోట్ల పెట్టుబడితో నిర్మాణం జరుగుతుంది. 1,400 ఉద్యోగాలు సృష్టిస్తుంది. ఈ ప్రాజెక్టులు రేమండ్ గ్రూప్‌ను హై-ప్రెసిషన్ ఇంజినీరింగ్, ఆటో మరియు ఏరోస్పేస్ కాంపోనెంట్లలో మరింత బలోపేతం చేస్తాయి. 2023లో మైని ప్రెసిషన్ ప్రొడక్ట్స్ మెజారిటీ స్టేక్ కొనుగోలు చేసి, రేమండ్ గ్రూప్ ఏరోస్పేస్ మాన్యుఫాక్చరింగ్‌లోకి అడుగుపెట్టింది. 1973లో స్థాపించబడిన మైని ప్రెసిషన్ ప్రొడక్ట్స్ లిమిటెడ్ ఆటోమోటివ్ మరియు ఇండస్ట్రియల్ కాంపోనెంట్ల మాన్యుఫాక్చరింగ్‌లో బలమైన వారసత్వం కలిగి ఉంది. 2004లో ఏరోస్పేస్‌లోకి అడుగుపెట్టి, గ్లోబల్ ఎయిర్‌క్రాఫ్ట్ ఒరిజినల్ ఎక్విప్‌మెంట్ మాన్యుఫాక్చరర్లకు మిషన్-క్రిటికల్ కాంపోనెంట్లు సరఫరా చేస్తోంది. ఏఐ మైని గ్లోబల్ ఏరోస్పేస్ లిమిటెడ్ ఏరోస్పేస్ మాన్యుఫాక్చరింగ్, ప్రెసిషన్ ఇంజినీరింగ్, హై-కాంప్లెక్సిటీ కాంపోనెంట్లు తయారీలో గ్లోబల్ ొఇఓఐ , టియర్-ఎ సప్లయర్లకు విశ్వసనీయ పేరు. ఈ ప్రాజెక్ట్‌కు అనంతపురం ఎంపిక కావడంలో కీలక పాత్ర పోషించింది ంఖ ప్రభుత్వ పారిశ్రామిక విధానాలు. టెక్స్‌టైల్ రాజు రేమండ్, ఇప్పుడు అనంతపురం నుంచి ప్రపంచానికి హై-టెక్ భాగాలను పంపించబోతున్నది. ఇది కేవలం ఒక వెయ్యికోట్ల పెట్టుబడి కాదు?ఇది ంఖ భవిష్యత్తుపై, మౌలిక సదుపాయాలపై, యువతపై రేమండ్ నమ్మకం. సాంప్రదాయేతర రంగాల్లో ఉపాధి అవకాశాలు, స్థానిక ఆర్థిక వ్యవస్థకు ఊపునిచ్చే శక్తి, మరియు అనంతపురాన్ని దేశంలోనే ఒక ఏరోస్పేస్-ఆటోమోటివ్ హబ్‌గా తీర్చిదిద్దే శక్తివంతమైన అడుగుగా భావిస్తున్నారు.

# సింహపురిలో తగువలాటలు

**నెల్లూరు, అక్టోబరు 17, (లక్ష్యం న్యూస్)**

ఉమ్మడి నెల్లూరు జిల్లాలో జనసేన పార్టీ ప్రభావం అంతంత మాత్రమే. 2024 ఎన్నికలకు ముందు అప్పటి జనసేన పార్టీ జిల్లా అధ్యక్షుడు మనుక్రాంత్ రెడ్డి జనసేనను వీడి వైసీపీలోకి వెళ్లడంతో అప్పటి నుంచి పార్టీ పరిస్థితి అగమ్య గోచరంగా మారింది. గునుకుల కిషోర్, నూనె మల్లికార్జున యాదవ్, సుజయ్ బాబు, నలిశెట్టి శ్రీధర్, వంటి నాయకులు తప్ప చెప్పుకోదగ్గ నాయకులెవరూ ఆ పార్టీలో లేకుండా పోయారు. దీంతో జనసేన పార్టీ ప్రభావం ఉమ్మడి నెల్లూరు జిల్లాలో పెద్దగా కనిపించేది కాదు. ఉన్న నాయకులే ఏదో ఒక కార్యక్రమంతో జనాల్లోకి వస్తూ పార్టీని ఎంతో కొంత బలోపేతం చేయాలని ప్రయత్నించే వారు. జనసేన పార్టీ ఉమ్మడి నెల్లూరు జిల్లాలో బలోపేతం దిశగా ముందుకెళ్తోంది. ఇలాంటి పరిస్థితుల్లో జనసేన నేతల వర్గ విభేదాలు ఒక్కసారిగా బయటపడ్డాయి. జనసేన నేత, టిడ్కో చైర్మన్ వేములపాటి అజయ్ కుమార్‌ను టార్గెట్ చేసుకొని పార్టీలో మొదటి నుంచి ఉన్న నియోజకవర్గ ఇంచార్జ్‌లందరూ తిరుగుబాటు ఎగుర వేశారు. అజయ్ కుమార్ యాంటీ వర్గం అంతా ఏకమై ఆరోపణలు, విమర్శలు గుప్పిస్తున్నారు.జిల్లాలో పార్టీని అజయ్ కుమార్ సర్వ నాశనం చేస్తున్నారని.. పార్టీని రోడ్డున పడేస్తున్నారని మండిపడుతున్నారు. తామందరం కష్టపడితే.. లాబీయింగ్ చేసి అజయ్ కుమార్ పదవి తెచ్చుకున్నారనేది ఆయన వ్యతిరేక వర్గం వాదన. పార్టీ కష్టకాలంలో ఉన్నప్పుడు పనిచేసిన నాయకులందరినీ పక్కన పెట్టేసి తన వర్గానికి చెందిన కొత్త వారికే ప్రాధాన్యత ఇస్తున్నారని అజయ్ కుమార్ తీరును తప్పుబడుతున్నారు. అంతేకాక జనసేన నియోజకవర్గ ఇంచార్జిలకు పనులు చేయొద్దంటూ..మంత్రులకు, ఎమ్మెల్యేలకు అజయ్ కుమార్ సూచిస్తున్నారని ఆరోపిస్తున్నారు.పార్టీ అధికారంలోకి రావడానికి తామంతా కృషి చేస్తే.. తమ కష్టాన్ని అధిష్టానం దగ్గర తాకట్టు పెట్టి అజయ్ కుమార్ నామినేటెడ్ పదవి తెచ్చుకుని ఇలా చేస్తున్నారని విమర్శిస్తున్నారు. జిల్లాలో పార్టీ కోసం ఏనాడూ పని చేయకుండా, ఇప్పుడు పదవితో నెల్లూరుకు వచ్చి పార్టీలో గ్రూపులు కట్టి, గందరగోళానికి దారితీస్తున్నాడని ఫైర్ అవుతున్నారు. ఎన్నికల సమయంలోనే వెంకటగిరి నియోజకవర్గ ఇంచార్జ్‌గా ఉన్న గూడూరు వెంకటేశ్వర్లు సైతం అజయ్ తీరుపై ఆగ్రహం వ్యక్తం చేశారట. జిల్లాలో పార్టీని నాశనం చేస్తున్నారంటూ తీవ్ర విమర్శలు అప్ప ట్లో కలకలం రేపాయి. జనసేన సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని నిర్లక్ష్యం చేస్తున్నారని అజయ్‌పై విమర్శలు వచ్చాయి.వేములపాటి అజయ్‌కుమార్ మొన్నటి వరకు కూడా రాజకీయాల్లో పెద్దగా పరిచయం లేని వ్యక్తి. డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్, నాగబాబులతో సన్నిహిత సంబంధాలున్న వ్యక్తి. ప్రభుత్వంలో జనసేన భాగమైనప్పటి నుంచి..నెల్లూరు జిల్లాలో అన్ని తానై వ్యవహరిస్తున్నారట. నెల్లూరు సిటీ నియోజకవర్గంలో జనసేనకు క్యాడర్ ఉంది. కోవూరు, వెంకటగిరి, ఆత్మకూరులో కూడా ఎంతో కొంత కార్యకర్తలు ఉన్నారు. ఆయా నియోజకవర్గాల్లో అజయ్ కుమార్ మరొక వర్గాన్ని ప్రోత్సహిస్తున్నారన్న ఆరోపణలున్నాయి.పవన్ కల్యాణ్, నాగబాబు దగ్గరికి ఎవరినీ పోనివ్వకుండా..అంతా తానే అన్నట్లు అజయ్ కుమార్ వ్యవహరిస్తున్నారట. ఇదే జనసేన పార్టీలో ముందు నుంచి పనిచేస్తున్న నేతలకు ఆగ్రహం తెప్పిస్తుందట. అజయ్ కుమార్‌ను కాదని ఎవరైనా పవన్ కల్యాణ్‌ను గానీ, నాదెండ్ల మనోహర్‌ను కానీ కలిస్తే వారిని దూరం పెట్టేలా వ్యవహరిస్తున్నారట. అందుకే నెల్లూరు నగర అధ్యక్షుడు దుగ్గిశెట్టి సుజయ్ బాబు ఆధ్వర్యంలో..జనసేన నియోజకవర్గ ఇంచార్జ్‌లంతా ఒక్కతాటిపైకి వచ్చి దుమ్మెత్తిపోస్తున్నారట.కూటమి మంత్రులు, ఎమ్మెల్యేలతో..అజయ్ కుమార్‌కు సన్నిహిత సంబంధాలు ఉన్నప్పటికీ పార్టీ బలోపేతం చేయకుండా గ్రూప్‌లను ప్రోత్సహిస్తున్నారని మండిపడుతున్నారు. పార్టీ బలోపేతానికి ఒక్క కార్యక్రమం కూడా ఆయన చేయడం లేదట. సొంతంగా కార్యక్రమం చేసేవారిని సైతం అడ్డుకుని ఇబ్బంది పెడుతున్నారట. అజయ్ కుమార్ లాంటి వ్యక్తులు నెల్లూరు జనసేనలో ఉంటే పార్టీ ఎప్పటికీ బలోపేతం కాదని నేతలు అధి ష్టానానికి ఫిర్యాదు చేశారట. సింహపురి జన సైనికుల వివాదంపై పవన్ కల్యాణ్ ఎలాంటి నిర్ణయం తీసుకుంటారో చూడాలి. ?

## తలగాచిపల్లి క్రాస్ వద్ద టైర్ పేలి దగ్ధమైన బస్సు..

# 29 మంది క్షేమం

**అనంతపురం (లక్ష్యం న్యూస్)**

గార్లదిన్నె మండలం తలగాచిపల్లి క్రాస్ వద్ద 44వ జాతీయ రహదారిపై అర్ధరాత్రి పెను ప్రమాదం తప్పింది. ప్రైవేట్ ట్రావెల్స్ బస్సు బెంగళూరు నుంచి రాయచూర్ లోని దేవదుర్గకు వెళ్తుండగా మార్గమధ్య లో బస్సు టైర్ పగిలింది. మంటలు ఎగిసి పడటంతో బస్సు పూర్తిగా దగ్ధమైంది. ఆ సమయంలో బస్సులో ఉన్న 29 మంది ప్రయాణికులు అప్రమత్తమై సురక్షితంగా బయటపడ్డారు. ఎస్సై మహమ్మద్ గౌస్ ఘటనా స్థలానికి చేరుకొని దర్యాప్తు చేపట్టారు...

Printed,Published and owned by CHALLA MADHUSUDHANA RAO,and Printed at VEERENDRA GRAPHICSD.NO.8-25-33, NTR Nagar, 2nd Line, Guntur - 522001. Guntur Dist, A.P. and Published at D.No.8-25-33, NTR Nagar, 2nd Line, Guntur - 522001, Guntur Dist, A.P. R.N.I. No. APTEL/2013/48712 Editor : CHALLA MADHUSUDHANA RAO